అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 22 ఏప్రిల్ 2023

అందరికి రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత మోహన్ రెడ్డి గ్రామంలోని మసీద్ లో ముస్లిం సోదరులకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం పెద్దలకు గౌరవ సన్మానం చేసి ముందస్తుగా ప్రతి ఒక్కరికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు



ఉమ్మడి వరంగల్‌కు వడగండ్ల ఇన్‌పుట్ సబ్సిడీ

- రూ.85.67 కోట్లు వరంగల్‌లో భారీ నష్టం
- 85 వేల 671 ఎకరాలో దెబ్బతిన్న పంటలు
- కౌలు రైతులకు సాయం..
- కమ్యూనిస్టుల విజయం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చి నెలలో కురిసిన వడగండ్ల వర్షాలకు పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఉమ్మడి జిల్లాలోని 6 జిల్లాల్లో ప్రధానంగా వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో భారీ నష్టం సంబవించింది. ఈ నష్టాలపై తొలిదశలో పంట నష్టాలపై ప్రాథమిక సర్వే నిర్వహించగా, తుది దశలో క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సర్వే నిర్వహించారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 74 వేల 797 మంది రైతులు 85 వేల 671 ఎకరాల్లో వివిధ పంటలను నష్టపోయారు. ఈ మేరకు బాధిత రైతులకు రూ.85.67 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడానికి ఆదేశాలిచ్చింది. వడగండ్ల వర్షాల నేపథ్యంలో మార్చి 22న సిఎం కేసీఆర్ వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం అడవి రంగాపూర్‌లో పర్యటించి బాధిత రైతులను పరామర్శించారు. ఈ పంట నష్టానికి సంబంధించి కౌలు రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయడం గమనార్హం. రైతుబంధు పథకాన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని సిపిఐ, సిపిఐ(ఎం) తదితర పార్టీలు డిమాండ్ చేసినా పట్టించుకోని సీఎం కేసీఆర్ వైఖరిలో తాజాగా మార్పు రావడం గమనార్హం. గత ఏడాది వడగండ్ల వర్షాలతో పంట దెబ్బతిన్నప్పుడు పర్యటించని సీఎం తాజాగా కురిసిన వడగండ్ల వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను పరామర్శించడం గమనార్హం. ఈ పర్యటనలో ఖమ్మంలో కమ్యూనిస్టు నేతలు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులతో కలిసి పంటలను సందర్శించడం, ఇదే సందర్భంలో కౌలు రైతులను ఆదుకోవాలని ఆ నేతలు కోరడంతో సీఎం అప్పటికప్పుడు కౌలు రైతులను ఆదుకుంటామని ప్రకటించారు. రైతుబంధు పథకాన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని కోరినా



పట్టించుకోని సీఎం ఎట్టకేలకు కమ్యూనిస్టు నేతల డిమాండ్ మేరకు కౌలు రైతులకు వడగండ్ల నష్టపరిహారం ఇవ్వడానికి అంగీకరించడం ఆ పార్టీల విజయమేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

రాష్ట్రంలో మార్చి నెలలో కురిసిన వడగండ్ల వర్షాలకు భారీ పంట నష్టం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షా 51 వేల 645 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 1 లక్షా 30 వేల 988 మంది రైతులు పంటలను నష్టపోయారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో ఇందుకుగాను రూ.151.64 కోట్లను ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఈ ఇన్‌పుట్ సబ్సిడీ వేయనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో వడగండ్ల వర్షాలతో పంటలకు తీరని నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో భారీ నష్టం సంబవించింది. వరంగల్ జిల్లాలో అత్యధికంగా పంట నష్టం జరగ్గా, మహబూబాబాద్ జిల్లాలో 12 వేల 684 మంది రైతులకు చెందిన 11,685.13 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు రూ.11.68 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బాధిత రైతులకు అందించనున్నారు. హన్మకొండ జిల్లాలో 7,340 మంది రైతులకు చెందిన 6,209.01 ఎకరాల్లో పంటలు దెబ్బతినగా, రూ.6.20 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేయనున్నారు. జనగామ జిల్లాలో 3,698 మంది రైతులకు చెందిన 4,612.39 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు రూ.4.61 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బాధిత రైతుల ఖాతాల్లో జమ కానుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2,302 మంది రైతులకు చెందిన 2,115.38 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఈ మేరకు రూ.2.11 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బాధిత రైతాంగానికి అందించనున్నారు. ములుగు జిల్లాలో 186 మంది రైతులకు చెందిన 113.20 ఎకరాల్లో పంటలు దెబ్బతినగా, రూ.11.35 లక్షలు బాధిత రైతులకు ఇవ్వనున్నారు.

కమ్యూనిస్టుల విజయం..

రైతుబంధ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలు ముందు నుండి డిమాండ్ చేసినా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వడగండ్ల వర్షాలకు సంబవించిన నష్టాల విషయంలో మాత్రం సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులు చేసిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఇన్‌పుట్ సబ్సిడీని కౌలు రైతులకు కూడా పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. మార్చి 22వ తేదీన సిఎం కేసీఆర్ వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించడానికి ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఇక్కడ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సీఎంను కలిసి కౌలు రౌతులను ఆదుకోవాలని, నేరుగా నష్టపరిహారం కౌలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. దీంతో సీఎం అక్కడికక్కడే నిర్ణయం తీసుకొని కౌలు రైతులకు సాయం చేయనున్నట్లు ప్రకటించారు. ఇదే క్రమంలో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం అడవిరంగాపూర్ గ్రామంలోనూ సీఎం కేసీఆర్ ఇదే విషయాన్ని గుర్తు చేశారు.

కౌలు రైతులకు ప్రథమం..

సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక వినూత్నంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని కేవలం భూములు కలిగిన పట్టాదారులకు మాత్రమే వర్తింపచేశారు. ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం నాడు పట్టించుకోలేదు. విపక్షాలు కౌలు రైతులకు వర్తింపచేయాలని డిమాండ్ చేసిన విషయం విదితమే. తాజాగా గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ వడగండ్ల వర్షాలకు సంబంధించి మాత్రం నష్టపోయిన కౌలు రైతులకు సాయం అందించడానికి నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

వరంగల్‌లోనే అధిక నష్టం

రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెలలో 17-21వ తేదీ వరకు వడగండ్ల వర్షాలు కురియగా, రాష్ట్రంలోనే అధికంగా వరంగల్ జిల్లాలో పంటలకు భారీ నష్టం జరిగింది. వరంగల్ జిల్లాలో 48 వేల 587 మంది రైతులకు చెందిన 60 వేల 936.26 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా బాధిత రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.60.93 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడానికి ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురిసిన వడగండ్ల వర్షాలకు భారీ పంట నష్టం సంబవించింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా స్పందించి ఎకరాకు రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించడం గమనార్హం. మార్చి 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు రాష్ట్రంలో వడగండ్ల వర్షాలు కురియగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6 జిల్లాల్లో పంట నష్టం జరిగినా అధికంగా వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో భారీ పంట నష్టం జరిగింది.



బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలా జరగాలి

- జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

పండుగ వాతావరణంలో మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ జరుగాలని ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడి నాగజ్యోతి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మేడారంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు, ఇంచార్జీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ పటిష్టతకు సంబంధించి ఈ నెల 25 న ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రతినిధుల సభకు సంబంధించి చర్చించారు. ఈనెల 25 న జెండా పండుగ సందర్భంగా గ్రామాలలో ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు విధిగా పార్టీ జెండా ఎగురవేయాలని, ఆ రోజు జరిగే ప్రతినిధుల సభకు ఆయా గ్రామాల ఇంచార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులతో స్థానిక పార్టీ శ్రేణులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్ లో జరిగే సభకు హాజరు కావాలని అన్నారు. త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు. కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు కచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ గ్రామ శాఖలకు పార్టీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు గడ్డం అరుణ,జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, బండారు చంద్రయ్య, ముండ్రాతి రాజశ్రీ, పిఎసిఎస్ డైరెక్టర్ లింగ చారి, మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, బిఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షులు, ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



పల్లె పల్లెల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పల్లె పల్లెలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గులాబీ జెండా రెపరెపలాడాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అన్ని గ్రామ కమిటీల ఇన్చార్జీలు మరియు అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఈనెల 25 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఇంటిపై బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలన్నారు. గ్రామంలోని ప్రజా ప్రతినిధులను, బీఆర్ఎస్ నాయకులను, సీనియర్ నాయకులను ఉద్యమ కారులను కార్యకర్తలను మహిళా సంఘాలను సోషల్ మీడియా వారియర్స్‌ను సమన్వయం చేసుకొని జెండా పండుగ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, మీడియా కన్వీనర్ పథ్వీరాజ్, అధికార ప్రతినిధి ప్రతినిధి భూ రెడ్డి మధుసూదన్ రెడ్డి, రాంనగర్ సర్పంచ్ గోవిందరావుపేట సర్పంచ్‌ఫోరం అధ్యక్షులు మోహన్ రాథోడ్, గోవిందరావుపేట మహిళా అధ్యక్షురాలు భక్తుల రాణి, ప్రసార కార్యదర్శి గణేష్ లాల్, మండల ఉపాధ్యక్షులు చుక్కగట్టయ్య, మండల కోశాధికారి రేండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



హమాలి రేట్ల పట్టిక ఏర్పాటు చేయాలి : రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

ఐకేపీ ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో హమాలి కార్మికుల కోసం హమాలి రేట్ల పట్టిక ప్రభుత్వం ఏర్పాటు చేసి అమలు చేయాలని తాడు, మాములు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేసే హమాలి కార్మికుల సౌకర్యార్థం ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సమంజసం కాదన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలి రేట్లు క్వింటానుకు 55 రూపాయలు ప్రభుత్వమే నిర్ణయించి నిర్ణయించిన ప్రకారం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుండి వసూలు చేయవద్దు అన్నారు. ఐకేపి కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని హమాలి కార్మికులకు రెండు జతల బట్టలు యూనిఫామ్స్ చెప్పులు ఇవ్వాలని అన్నారు. తాడుమామలు తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన హమాలి కార్మికులకు నెలకు రూ . 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు అపరాధపు రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బైరగోని బాలరాజు గౌడ్, యూనియన్ జిల్లా నాయ కులు అన్నెబోయిన రాజు, పండుగ రాజారాం, మద్దూరి యాదగిరి, శ్రీరాముల శ్రీనివాస్, కొన్నే రవీందర్ తదిరులు పాల్గొన్నారు.



ఐకెపీ వీఓఏలు సమ్మెలో పాల్గొనడం లేదు

- డీఆర్‌డీఓ పీడీకి వినతిపత్రం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వీఓఏలు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం లేదని డీఆర్‌డీఓ పిడి పురుషోత్తంకు విఓఏ సంఘం జిల్లా కమిటీ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో విఓఏ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ అనుబంధంగా కొన్ని జిల్లాలో గత నెల రోజుల నుండి వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నారు. ఆయా జిల్లాల విఓఏ ఉద్యోగులు నిరవదిక సెమ్మ చేస్తున్నారు. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిఆర్ఎస్‌కేవి అనుబంధంతో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు మారేపల్లి మాధవి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కారానికి వెళ్ళాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, మండలాల వీఓఏ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం లేదని వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాజుల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్, కోశాధికారి శ్రీరామ్ తిరుపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మడి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంద్ర రమేష్, టేకుమట్ల, చిట్యాల ,మండల అధ్యక్షురాళ్ళు సుమతి, రజిత, చిట్యాల మండల కోశాధికారి గుర్రం రామస్వామి, నాయకులు పులి మహేష్, అనిల్, పద్మ శైలజ, విజయ, అజ్మీర రాజు, బండారి రమేష్ పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా జనగామ జిల్లా

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన టీ హబ్ రేడియాలజీ ల్యాబ్ మామోగ్రామ్, టుడీ ఈకో, 500 ఎక్రే మిషిన్ అల్ట్రా సౌండ్ స్కాన్ క్రేయో థెరపీ, కోల్పో స్కోపిలను అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునతో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకుముందు చంపక్ హిల్స్ లోని ఎంసీఏ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్వహించబోతుందా మెడికల్ కాలేజీ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న జిల్లాల అభివద్ధి



వేగవంతంగా జరుగుతుందని అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా హైదరాబాద్కు కూతవేటు దూరంలో ఉన్న జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పేదల కు ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ ఉందని అన్నారు. ఇప్పటికే తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ టి హబ్, ఏర్పాటుచేసి అత్యుత్తమ సేవలు అందించు దేశంలో మంచి గుర్తింపు సాధించిందని అన్నారు. మాత శిశు సంరక్షణ కేంద్రం పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పిల్లలకు తల్లులకు అందుతున్న వైద్య సేవలపై జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆస్పత్రిగా అవార్డులు అందుకుందని గుర్తుకు చేశారు. జిల్లా కేంద్రంలో 100 సీట్లతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినారని వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులకు ప్రారంభం కానున్నాయని అన్నారు. ఈరోజు ప్రారంభించిన రేడియాలజీ ల్యాబ్ లో ఆడవారికి సంబంధించిన రొమ్ము క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వివిధ రకాల క్యాన్సర్లను, గుండెకు సంబంధించిన వ్యాధులు వయసులతో తేడా లేకుండా అన్ని వర్గాల వారికి వైద్య పరీక్షలు అందించేందుకు సుమారు కోటి రూపాయలతో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బల్దే సిద్దిలింగం, ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్ రావు, జడ్పిటిసి దీప్తి, ఎంపీపీ కళింగరాజు, స్థానిక కౌన్సిలర్ కళ్యాణి, జనగామ పుర ప్రముఖులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిబంధనల ప్రకారం

ఖాళీ పోస్టుల నియామకం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో వైద్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ పకడ్బందీగా నిబంధనల ప్రకారం జరగాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సందర్శించిన కలెక్టర్ ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ సంబంధించిన ఫైల్, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతీయ వైద్య మిషన్ కింద ఎస్ఎన్.సి.యూ, ఎన్‌బిఎస్‌యూ కింద ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసామని, దానికి వచ్చిన దరఖాస్తులలో నుంచి మెరిట్ జాబితా తయారు చేసే నోటిస్ బోర్డు పై అంటించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 19 స్టాఫ్ నర్సులు, 2 వైద్య అధికారులు, 14 సెక్యూరిటీ స్టాఫ్, 3 సహాయ స్టాఫ్, 3 ఎన్‌బిఎస్‌యూ స్టాఫ్ నర్సు పోస్టుల పరిస్థితి ప్రక్రియ చేపట్టామని అన్నారు. వీటికి సంబంధించిన మెరిట్ జాబితా జిల్లా వైజాగ్ శాఖ అధికారి కార్యాలయ నోటీసు బోర్డుపై 22(నేడు) ఉదయం 10.30 గంటల నుంచి 24 సాయంత్రం ఐదు గంటల వరకు ప్రదర్శించబడుతుందన్నారు. జిల్లా వెబ్ సైట్ లో సైతం అందుబాటులో ఉంటుందని, అభ్యర్థులు దానిని పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,డా. శ్రీరామ్, మెడికల్ సూపరింటెండెంట్ తిరుపతి, సంబంధించిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న నియోజకవర్గ ప్లీనరీ

- సభాస్థలి పరిశీలించిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 25న నియోజక వర్గ కేంద్రంలో నియోజక వర్గ ప్రతినిధుల సభ (మినీ ప్లీనరీ) నిర్వహించనుండగా శుక్రవారం మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సభాస్థలిని, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వేల మందితో నియోజకవర్గ ప్లీనరీ ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల నుంచి పార్టీ శ్రేణులను తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్లీనరీ సమావేశంలో పార్టీ జెండా మొదటగా ఎగురవేసి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రెండో విడత ఆత్మీయ సమావేశాలు మే నెలలో 5న కరుణాపురం, 12న మీదికొండ, 17 న కళ్లెం, 21న ఖిలాషాపూర్, 26న మల్కాపూర్ క్లస్టర్లలో జరుగుతాయని తెలిపారు. ప్లీనరీకి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలునిచ్చారు. నియోజక వర్గ నాయకులు గట్టు రమేష్, నాగరబోయిన శ్రీరాములు, తోట సత్యం, నెలమంచ అజయ్ రెడ్డి, మంతపురం ఎల్లా గౌడ్, గుర్రం ఏసుబాబు ఎంపిటిసి గుర్రం రాజు, చింత శ్రీను, జ్యోతి రెడ్డి, మౌనిక, కలకోల నరేందర్, జింక బిక్షపతి, జోగు కుమార్, రైమాన్, తదితరులు పాల్గొన్నారు.





మారు మూల గ్రామాల రోడ్ల అభివద్దే కెసిఆర్ ప్రత్యేక ప్రణాళిక

రఘునాథపల్లి : మారు మూల గ్రామాల్లో సైతం ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక సిద్ధం చేశారని, సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథ్ పల్లి మండలం ఇబ్రహీంపురం లక్ష్మీ తండా మాదారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వెల్దిగ్రామంలో 32 లక్షలతో చేపట్టిన బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిలో నియోజవర్గం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు.. గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ పథకాలను చేశారు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిందని తెలిపారు. ఈనెల 25న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో మినీ ప్లీనరీ ఏర్పాటుకు సిద్ధం చేశామని అన్నారు. పిఆర్ డిఈ శ్రీనివాస్, జెడ్పీటీసీ అజయ్ మణికంఠ, బి ఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వరాల రమేష్ యాదవ్ అశోక్, మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్లు నూనె ముందల యక స్వామి గౌడ్, రాజ్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మహిళా నాయకురాలు మట్లపల్లి సునీత రాజు తిప్పారపు రమ్య బాబురావు, మంజుల, రవి, బుచ్చయ్య గౌడ్, మల్లారెడ్డి చెంచు రమేష్, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



అధికారులు నిబద్ధతతో

పని చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జిల్లా అభివృద్ధికి అధికారులు నిబద్ధతతో, సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన వివిధ అభివృద్ధి పనులపై మూడు నియోజకవర్గాలపై అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధి పనులను జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల వారీగా సాధించిన ప్రగతని సమీక్షించారు. అంతర్గత రోడ్లు, పాఠశాలలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, వైకుంఠథామాలు, నర్సరీలు, పల్లె ప్రగి వనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు వేదికలు, తాగు నీరు, సాగు నీరు, విద్యుత్, దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన దళిత బంధు, రైతు బంధు, రైతు భీమా, రెండు పడక గదల నిర్మాణం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగామలో చేయబోయే మెడికల్ కళాశాల నిర్మాణం, రేడియోలాజీ ల్యాబ్ తదితర పనులపై నియోజకవర్గ స్థాయిలో ప్రగతి ప్రణాళికలను ఛాయా చిత్రాలతో సహా ముఖ్య ప్రణాళిక అధికారి ఈనెల 28 లోను నివేదిక అందజేయాలని ఆదేశాంచారు. జిల్లా గ్రామీణాభివృద్ధి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కుల వృత్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ గొర్రెల పంపిణీకి సిద్దింగా ఉండాలని, ప్రభుత్వం సూచనల మేరకు 12 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి గొర్రెల కొనుగోలును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం ఇస్మాయిల్, డీఆర్‌డీఏ పిడి రాంరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఓటుతో రెండు ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

వచ్చే ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని టి పి సిసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పోతుగళ్ళ,ఇప్పలపల్లి, అకినపల్లి, పర్లపల్లి గ్రామాల్లో కొనసాగిన హాత్ సే హాత్ జోడో యాత్రలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు.దేశాన్ని దోచుకోవడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాన్ని దోచుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పోటీ పడుతున్నాయన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని వచ్చే ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలకు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు.యాత్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. యాత్ర మధ్యలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.



కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల, రైతుల ఆకలి చావులు, ఆత్మహత్యలు సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఎలాంటి ప్రయోజనాలు కలగలేదన్నారు ఈ నాయకులకు పర్సంటేజీల మీద ఉన్న ధ్యాస గ్రామాల అభివద్ధిపై లేదని విమర్శించారు. అవినీతిపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెడతారన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చే ఎన్నికల్లో అక్రమ సంపాదన ఎంత ఖర్చు పెట్టినా ప్రజలు ఓటేసే పరిస్థితి లేదన్నారు.ఎన్నికలెప్పుడొచ్చినా, భూపాలపల్లి లో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, మండల మాజీ కో ఆపరేటివ్ చైర్మన్ పోలినేని లింగారావు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వొనపాకల ప్రసాద్ మండల ముఖ్య నాయకులు తక్కళ్ళపల్లి రాజు, మండ రవి, మల్సాని రాజేశ్వర్ రావు, పడిదల ప్రకాష్ రావు, నడిగోటి రాము, వొనపాకల లింగయ్య లతో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

నవతెలంగాణ

2

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ

శనివారం 22 ఏప్రిల్ 2023



పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్

నవతెలంగాణ - కాటారం

విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు కేసీఆర్ ప్రభుత్వానికి పట్టవా అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్లను పెంచాలని అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్, కాటారం మండల కమిటీ సభ్యులు తరుణ్, విష్ణు, కార్తీక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు



25న ములుగులో ప్రతినిధుల మహాసభ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్నాయక్

నవతెలంగాణ - ములుగు

భారత రాష్ట్ర సమితి కార్య నిర్వహక అధ్యక్షులు, ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు ఆదేశానుసారం ఈనెల 25న మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోనీ లీలా గార్డెన్లో జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కుసుమ జగదీష్ అధ్యక్షతన జరిగే ములుగు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మల్లంపల్లి, మహమ్మద్ గౌస్ పల్లి గ్రామాలలో నాయకులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లం పల్లి సర్పంచ్ చందా కుమార్,స్థానిక ఎంపిటిసి లు మాచర్ల ప్రభాకర్, జన్నారపు శ్రీను, మహ్మద్ గౌస్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు యువ రాజు, వార్డు సభ్యులు నరహరి,రమేష్,శంకర్,సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి మల్లా రెడ్డి, మొర్రి రాజు మల్లం పల్లి, మహ్మద్ గౌస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



30న డీఎస్పీ పాదయాత్ర ముగింపు సభ

- జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత శక్తి ప్రోగ్రాం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 30న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు బహిరంగ సభ ఉంటుందని. ఈ సభకు జిల్లా నుండి దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు, కార్యకర్తలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు విద్యావంతులు, ఉద్యోగస్తులు ప్రజాస్వామ్యవాదులు లక్షలాదిమంది భారీగా తరలి వచ్చి ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి అశోక్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మణ్, నాగరాజు, శ్యామ్, హరీష్ నరసింహ, దశరతం, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ఆవిష్కరణ దినోత్సవం

నవతెలంగాణ-తరిగొప్పుల

మానవ అభివద్ధికి సంబంధించిన అన్ని అంశాలలో సజనాత్మకత మరియు ఆవిష్కరణల పై అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 21వ తేదీని సృజనాత్మక ఆవిష్కరణల దినోత్సవంగా ప్రకటించిందని సర్పంచ్ అమీర్ శెట్టి .వీరేందర్ శుక్రవారం అన్నారు. ప్రపంచ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధి అక్కరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రపంచ ఆవిష్కరణ సజనాత్మక దినోత్సవ ఆవశ్యకతను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు యాదగిరి, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



టార్గెట్లు పూర్తి చేయాలి : జీసీసీ

నవతెలంగాణ- ములుగు

ములుగు గిరిజన కోపరేటివ్ సొసైటీ సిబ్బంది తమ తమ టార్గెట్లను పూర్తి చేయాలని జీసీసి డివిజనల్ మేనేజర్ ప్రతాపరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ములుగు జిసిఎస్ 2023 24 ఆర్థిక సంవత్సరం లావాదేవులపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలని తెలిపారు. పెట్రోల్ బంక్ల టార్గెట్లను పూర్తి చేయాలని, అటవి ఉత్పత్తుల, డియర్ సెల్ డిపోలో టార్గెట్లు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గోదాంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ర్యాకం శ్రీనివాస్, అకౌంటెంట్ యాకయ్య, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్సీఎల్టీ తీర్పును సమ్మతించని బిల్ట్ కార్మికులు

- అన్యాయం జరిగిందంటూ ఆవేదన
- బిల్ట్ ఆస్తుల ఆక్రమణకు నిర్ణయం

నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే పల్ప్ కు మార్కెట్ లేదనే సాకుతో 2014 ఏప్రిల్ నుండి మూతపడిన బిల్ట్ కర్మాగారంలో దింపుడు కల్లం ఆశగా పని చేస్తున్న కార్మికులకు 2023 మార్చి 31 వెలువడిన ఎన్సీఎల్టీ కోర్టు తీర్పు ఆశనిపాతంలా మారింది. కోర్టు తీర్పు ప్రతి కార్మికులకు ఏప్రిల్ 13 అందుకున్న కార్మిక జేఏసీ నాయకులు శుక్రవారం టైం ఆఫీసు ప్రాంగణంలో కార్మికులతో సమావేశమై చర్చలు జరిపారు. ఎన్సీఎల్టీ కోర్టు తీర్పు అందులోని సారాంశం కార్మికులను నిరాశ పర్చేట్టుగా ఉండడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొనడంతో భవిష్యత్ కార్యాచరణపై జేఏసీ నాయకులకు కార్మికులకు వాదోపవాదాలు జరిగాయి. బిల్ట్ కార్మికులకు 52 నెలల జీతం బకాయిలు మొత్తాన్ని



చెల్లించాలని ఎన్సీఎల్టీ కోర్టును ఆశ్రయించగా మూడు సంవత్సరాలకు కోర్టుతీర్పు వెలువడింది. అందుకు సంబంధించి వాదించిన రిసోల్యూషన్ ప్రొఫెషనల్ కంపెనీ ఆస్తుల విలువ వేలకోట్ల రూపాయలుండగా కేవలం 700 కోట్లకు నిర్ణయించింది. అందులో కమలాపురం బిల్ట్ కార్మికులకు తొమ్మిది కోట్లు ఇవ్వాలని నిర్ణయించి మూడు సంవత్సరాలు ఎన్సీఎల్టీలో పనిచేసిన రిసోల్యూషన్ ప్రొఫెషనల్ ఖర్చులకు 69 కోట్లు తీసుకుని కార్మికులను గాలికి వదిలివేయడం న్యాయం కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి తీవ్ర అన్యాయాన్ని కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిల్ట్ కార్మికులకు 9 కోట్లు నిర్ణయించడం న్యాయసమ్మతం కాదని ఈ నిర్ణయాన్ని ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ కమిటీ సమీక్షించి కార్మికులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. లేని ఎడల కమలాపురంలోని బిల్ట్ కంపెనీ భూములను, భవనాలను కార్మికుల స్వాధీనపరచుకుంటారని తేల్చి చెప్పారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువెంటనే స్పందించి కార్మికులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు వడ్లూరి రామచందర్, మునిగాల వెంకటేశ్వర్లు, పెద్ది నరసింహారావు, ఎస్.కే కుర్బాన్ అలీ, వింజమూరి రవిమూర్తి, వంగేటి వెంకటరెడ్డి, రామిరెడ్డి సురేష్, బండారి వెంకటేశ్వర్లు, మారుపాక తిరుపతిరెడ్డి, పప్పు వెంకటరెడ్డి, బోనగిరి యాదగిరి, కార్మికులు పాల్గొన్నారు.

ముస్లిం కుటుంబాలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ- కాటారం



కాటారం మండలంలోని చింతకాని, గంగారం, దేవరంపల్లి, అంకుషాపూర్, ఇబ్రహీం పల్లె గ్రామాలలోని మసీదు ల వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తన సొంత ఖర్చులతో చీరలు, సేమియా, చక్కెర, ఖర్జూర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల గూడెం ఎంపీటీసీ బండం రాజమణి, సర్పంచ్ దెబ్బేట సరోజన రాజేష్, మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య డోలి అర్జయ్యా, ఉప సర్పంచ్ కొత్తపల్లి శేఖర్, దెబ్బేట స్వామి, బాపురెడ్డి, మంతెన చిరంజీవి, రాము, సమ్మిరెడ్డి, రాజేష్, ఆశయ్య, నవీన్ తదితరులు ఉన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో ధర్దేపల్లి, కొండాపురం, బిఖ్యానాయక్ పెద్ద తండా, ముత్తారం, మంచుప్పుల, గుడికుంట తండా, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీ ఆధ్వర్యంలో విసునూరు, చెన్నూరు, చీమల బావి తండా, గూడూరు, మల్లంపల్లి, వావిలాల, వల్మిడి, ఈరవెన్ను, శాతపురం గ్రామాలలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి తో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, బి గ్రేడ్ ధాన్యానికి 2040 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ధాన్యం తేమ శాతం 17 మించరాదని సూచించారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొను గోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తాలు లేకుండా పట్టే యంత్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు నాణ్యతతో కూడిన తేమ లేని ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వరుస క్రమంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల వైస్ చైర్మన్లు కారుబోతుల వేణు, బానోతు రామ్ ధన్ నాయక్, ఏపీఎం రమణాచారి, పాలకుర్తి సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, తొర్రూర్ సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల డైరెక్టర్లు, ఐకెపి సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

మహాదేవపూర్లో అవర్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన శుక్రవారం ప్రపంచ సృజనాత్మకత, ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా అవర్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా ఆలోచించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని సర్పంచ్ అన్నారు. గ్రామంలోని అనేక సమస్యలను పరిష్కరించుకునే పరిజ్ఞానం మానవ మేధస్సు తో సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలకు భారం కాకుండా కోతులను కట్టడి చేయాలని ఆలోచన చేయడం వల్లే సమస్యను కొంత పరిష్కరించగలిగామని అన్నారు. ఇది ఆవిష్కరణ లాంటిదేనని అన్నారు. చెత్త లేని పరిశుభ్రమైన గ్రామం చేయడానికి కొత్తగా ఆలోచించి,చెత్త కుండీలు తొలగించి,సొంత ఖర్చుతో 13 నెలల పాటు ట్రాక్టర్ ద్వారా ఇంటింటి నుండి చెత్త సేకరించి,గ్రామంలో కొత్త మార్పు తీసుకవచ్చామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ తర్వాత,ఇంటింటికి చెత్త బుట్టలు అందజేసిన తర్వాత చెత్త సేకరణలో మరో ముందడుగు గల్లీ గల్లీ కి తిరగడానికి మరో బొలెరో వ్యాన్ కొనుగోలు చేశామన్నారు. డ్రైనేజీలు,రోడ్లు,షాపింగ్ కాంప్లెక్స్ లు పూర్తి చేయగలిగామని అన్నారు. యువత వ్యసనం వదిలిపెట్టి ఉపాధిపైపు ఆలోచించాలన్నరు. మార్పుకోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తే గ్రామంలో మార్పు సాధ్యం అవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి,శ్రీ షిరిడీ సాయిబాబా దేవస్థానం చైర్మెన్ మెరుగు లక్ష్మణ్,సీనియర్ నాయకులు మెరుగు శేఖర్,చిలుక రమేష్,వావిల్ల సమ్మయ్య,రాజు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారుల దాడి హేయమైన చర్య

- జిల్లా జేపీసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు



గుత్తి కోయ గుడాలపై ఫారెస్ట్ అధికారుల దాడి చేయడం హేమైన చర్య అని జిల్లా జేపీసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు. ములుగు మండలంలోని జగ్గన్నగూడెం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయ ఆదివాసి కుటుంబాలను వారి గుడిసెలను, వారి జీవన విధానాలను పరశీలించేందుకు గొత్తికోయ గూడాలను శుక్రవారం ఆయన సందర్శించారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసినా గుత్తి కోయలు అడవిలోనే అడవి పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. వారిపై ఫారెస్ట్ అధికారులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వారు అడవి తల్లి బిడ్డలని కనీసం కరెంటు నీటి సౌకర్యం కూడా ఉండదని అన్నారు. వారు వాగులు చెరువుల పైనే ఆధారపడి జీవిస్తారని అన్నారు. అడవిలో దొరికే పండ్లు పల్లారాలు అమ్ముకొని జీవిస్తారని అన్నారు. ఇప్పకాయ, నేరేడ పండ్లు, ఉసిరికాయ, జిన్న పండ్లు, అడవి కాకరకాయ, ఇంకా రకరకాల పళ్ళు పలారాలపై ఆధారపడి జీవిస్తారని అన్నారు. అడవిలో వారి జీవనో పది కొరకు కొత్త భూమిని పోడు చేసుకుని సాగు చేసుకుని జీవిస్తారని అన్నారు. వారిపై ఆదివాసులపై, వారి ఇండ్లపై ఫారెస్ట్ అధికారులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. వారి పిల్లలకు చదువు వైద్యం అందుబాటులో ఉండాలని అన్నారు. చింత నారాయణ, గణేష్, సాంబయ్య, గుత్తి కోయ నాయకులు కుల పెద్ద మనుషులు లింగమూర్తి, మాదూరి సోనా, కారం కోశయ్య, కాటన్ లక్ష్మయ్య, కురుసం ఉమేష్ తదితర గుత్తి కోయల పెద్ద మనుషుల సమక్షంలో వారి కుటుంబాలను పరామర్శించారు.

యువత సన్మార్గంలో పయణించాలి : ఎస్పై

నవతెలంగాణ -మహాముత్తారం



యువత సన్మార్గంలో నడిచి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోణం పేట గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి గ్రామస్తులతో ఎస్సై మాట్లాడారు. మావోయిస్టులకు ఎవరుకుడా సహకరించొద్దని, మావోయిస్టు దుశ్చర్యల గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందా లని తెలియజేశారు. అడవి ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడకూడదని, విద్యుత్ తీగలు అమర్చి ప్రాణాలు తీస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించడం జరిగింది. యువత గుడుంబా, గుట్కా, గంజాయి , గేమింగ్ వంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. వడగాలులు, ఎండ తీవ్రత పెరిగినందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా అనుమాదాస్పదంగా కొత్త వ్యక్తులు సంచ రించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అత్యవసరంలో 100కు డయల్ చేయాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : రాజేందర్గౌడ్

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గం లో బలోపేతం చెయ్యడం కోసం అహర్నిశలు కషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తనకు బాధ్యతలు అప్పగించిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు, సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులకు పార్టీ మండల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు జిల్లా,మండల, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

'మత సామరస్యానికి ప్రతీక రంజాన్'

నవతెలంగాణ - ములుగు



ములుగు పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద ముస్లిం సోదరుడు ఎండీ ఆజాద్లకు బట్టలు, నిత్యావసర సరుకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఎండీ కరీం కు శివ సాయిరాం మెన్స్ వేర్ ఫ్యాషన్ అధినేత ప్రభు శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్,సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,యూత్ నాయకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల లో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం నెల్లుట్ల గ్రామంలో గురువారం రాత్రి ముస్లిం సోదరుల అహ్వానం మేరకు మసీద్ లో ఇఫ్తార్ విందులో భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. సౌదీ నుండి మక్కానీ తీసుకురాగా వారి చేతుల మీదుగా మసీదు లో ప్రతిష్టించారు. వారు అడిగిన కొన్ని పనులకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం సోదరులు, స్థానిక నేతలు హాజరయ్యారు.

ముస్లీంలకు రంజాన్ కానుక అందజేత

నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్



మండలంలోని తాటికొండ, చిల్పూర్ మండలం రాజవరం గ్రామలలో ముస్లీం మైనారిటీ సోదరులకు పవిత్ర రంజాన్ మాసం కానుకగా నిత్యవసర వస్తువులను, కేసీఆర్ కిట్టు ను బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారేపల్లి శ్యాం రెడ్డి, ఘన్ పూర్ వైస్ ఎంపిపి సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి దంపతులు శుక్రవారం అందించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ, పండగ కానుకలు అందజేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో రాజవరం మైనార్టీ సెల్ నాయకులు ఎండీ యాకూబ్ పాషా, అస్సాద్, అన్వర్, రఫీ, షఫీ, ఆఫ్రిద్, సోహెల్, తాటికొండ ఉప సర్పంచ్ మారపాక రాములు, గ్రామ, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అయాజ్ , మహమ్మద్ మోసిన్.అలీ అరాఫత్, తదితరులు పాల్గొన్నారు.

'సర్వ మతాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

నవతెలంగాణ-పాలకుర్తి



సర్వ మతాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కషి చేస్తుందని జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పాలకుర్తిలో పేద ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా మదర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పండుగలకు గుర్తింపు ఇస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. హిందూ,ముస్లిం, క్రైస్తవులకు ప్రభుత్వం సమన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను పేద ముస్లింలు సద్వినియోగం చేసుకొని, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ముస్లిం పెద్దలు ఎండి సలాం తదితరులు పాల్గొన్నారు.



త్వరితగతిన సీఎంఆర్ రైస్ డెలీవరి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో మిల్లర్లు ఎఫ్సీఐ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన సీఎంఆర్ రైస్ డెలీవరి అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య తో కలిసి సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో యాసంగి రభి 2022 -23 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలన్నారు. యాసంగి పంటకు సంబంధించిన పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలీవరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2022-23 యాసంగి రైస్ డెలీవరి సంబంధించి రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యంతో నిర్వహించి ఎఫ్సిఐకు డెలివరీ చేయాలని తెలిపారు. ఎఫ్సిఐ వద్ద రైస్ మిల్లర్లకు ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి సమన్వయం కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎఫ్సిఐ వద్ద డీటీలను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తామని అన్నారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలీవరి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎఫ్సిఐ గోదాం వద్ద అధిక సమయం వాహనాలు వేచి చూడకుండా త్వరితగతిన గోదాం స్పేస్ చూపించాలని, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అరవింద్ కుమార్ రెడ్డి, డిఎం రాములు, జిసిసి డిఎం ప్రతాపరెడ్డి, డిఏఓ గౌస్ హైదర్ డిప్యూటీ ఏపిడి శ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్లు, మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్తో మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అవుతున్నా కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వార పారదర్శకమైన విచారణ చేపట్టాలని, కేసు నమోదు నుండి చార్జి షీట్ వరకు ప్రతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించి ఫైనల్ చేయాలని ఎస్పి పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ గురించి వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేధించాలని, దొంగతనాల కేసులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. కేసుల చేధనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. సిసిటిఎన్ఎస్లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. నాన్ బేయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. దొంగ తనాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నియంత్రణ గురించి కట్టుదిట్టంగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుని పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి ఫిర్యాదు పై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఏఆర్ అదనపు ఎస్పీ (ఎ.ఆర్) వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీ ఏ రాములు, జి రామ్ మోహన్ రెడ్డి, జిల్లా పరిధి సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



దేవస్థానం మన్యం భూములు చదును

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సంబంధించిన భూములు దశాబ్దాల పాటు తుమ్మ చెట్లు పెరిగి నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటివరకు ఏ చైర్మన్ కూడా పట్టించుకోలేదు. కానీ ఇటీవల దేవస్థానం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పాలకమండలి సభ్యులు బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానంకు సంభదించిన అన్యాక్రాంతం అవుతున్న మన్యం భూములు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఉద్దేశంతో జెసిబితో చదును చెపించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, డైరెక్టర్స్ సిద్ధాంతి భానుప్రకాష్, కలికోటదేవేందర్, అడుప సమ్మయ్య కామిడీ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసిల్దార్ను కలిసిన శ్రీనివాసరావు


ఇటీవల బదిలీపై మహాదేవపూర్ నూతన తహసిల్దార్గా వచ్చిన మాధవిని శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. కాళేశ్వరం దేవస్థానం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కంటి వెలుగు నిరుపేదలకు వరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పాత ఇస్సిపేట, బంగ్లాపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సరళ శ్రీనివాస్, రజిత యువరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచిత కళ్ళద్దాలను పొందాలని సూచించారు. ప్రజల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి, ఏఎన్ఎంలు, మండల సమాఖ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు,జిపి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.







గ్రామపంచాయితీ షాపుల వేలం పాట పూర్తి

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట పూర్తైనట్లు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్ కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు జీపీ కాంప్లెక్స్‌లకు వేలంపాట నిర్వహించగా గ్రామస్తులు షాపులను సొంతం చేసుకునేందుకు ఆసక్తి చూపించారు. అందులో 1,2,4 నెంబర్లు గల షాప్‌లకు నెలకు రూ.2075లు, 7వ నెంబర్ షాప్ కు నెలకు రూ.1215లకు, నెంబర్ 9 గల షాప్ కు రూ.520లకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షులు మేడ యాదగిరి, కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, వార్డు సభ్యులు, షాప్‌ల యజమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ లో శుక్రవారం కీర్తి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సీనియర్ నాయకులు గంద్రతి భాస్కర్, సుందరయ్య నగర్, ఎస్సార్ నగర్ శాఖ అధ్యక్షులు జంగం రాజు, పసలాది మల్లయ్య డివిజన్ కార్యదర్శి ఎండి ఆజాం, మహిళా విభాగం డివిజన్ కార్యదర్శి రంగరాజు విజయ, ఎండి.చోటు తదితరులు పాల్గొన్నారు.

నేతన్నకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

నేతన్నలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంపల్లి పద్మశాలి సంఘ నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో లక్ష్మీ చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి నూతన భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి భవనం నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేసివ్వాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏర్పాటవుతున్న కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో తప్పకుండ పద్మశాలీలలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి,జెడ్పిటిసి,వైస్ ఎంపిపి,పద్మశాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా నిరసన



నవతెలంగాణ-కాజీపేట

నేషనల్ పెన్షనర్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ శుక్రవారం కా జీపేట నందు రైల్వే కార్మికులు నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సౌత్ సెంట్ర ల్ రైల్వే మజ్దూర్ యూనియన్ టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ సమ్మయ్య మాట్లాడుతూ ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు జనరల్ సెక్రెటరీ డాక్టర్ శంకర్రావు, జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, డిజిటల్ రథసారథి డివిజనల్ రథసారథి పి.రవీందర్ ఆదేశాల మేరకు కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ టెక్నికల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నేషనల్ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్పీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేజనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ రాఘవేందర్, చెర్మన్ రాజు,టటజరర్ సదాశివ్, అసిస్టెంట్ సెక్రటరీలు రాజు, రాధిక, రఫీ , వైస్ చైర్మన్ హరీష్,సందీప్ కుమార్ యూత్ కమిటీ కన్వీనర్ రాజకుమార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కాజీపేట

ట్రాఫిక్ నిబంధన ముల్లంగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురు మైనర్ బాలులను గుర్తించి వారిపై చార్జిషీట్స్ వేసి శుక్రవారం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఆట్టి మైనర్ బాలులను రెండు రోజులు బాలల పరిశీలన గృహానికి పంపించడం జరిగిందన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు కుటుంబ సభ్యులకు జరిమానా విధించడం జరిగిందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినమైనర్లు, మేజర్లకు చార్జిషీట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సిఐ రామకష్ణ అన్నారు.

నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలి

జీఎంపీస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలని, క్యాస్ట్ సర్టిఫికెట్ నిబంధన ఎత్తివేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కి మండల కమిటీ ఆధ్వర్యంలో నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించడానికి సన్నాహాలు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల ఆర్థికంగా అభివృద్ధికి ఉపయోగపడాలని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ జిల్లాలో రెండోవిడతలో సుమారు 7348మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంది. ఐనవోలు మండలంలోని సింగారం, హసన్‌పర్తి మండల కేంద్రంలో 530 లబ్ధిదారులను ఎంపిక చేయలేదని వీరిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్ పెట్టిన ఇప్పటివరకు ఎంపిక చేయకపోవడం శోచనీయమన్నారు.

ఈసారి దళారుల ప్రమేయం లేకుండా, అక్రమాలకుతావు లేకుండా, లబ్దిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీచేస్తే గొల్ల కురుమలు నచ్చిన గొర్రెలు, ఇష్టమొచ్చిన చోట కొనుగోలు చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి పర్వతాలు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, పిండి రమేష్ మండల అధ్యక్షులు కార్యదర్శులు దయాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మనువాద ఎజెండాతో ఆర్ఎస్ఎస్

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్



నవతెలంగాణ-హన్మకొండ

మనువాద ఎజెండాతో ఆర్ఎస్ఎస్, బీజేపీ ముందుకు వస్తున్నాయి, మనువాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ కోసం పోరాటాలను ఉదతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రొంటల దేవా అధ్యక్షతన సమావేశం జరిగింది. డీహెచ్‌పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి దోహదం చేస్తున్నాయన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు బీసీ ప్రధాని అని గప్పాలు కొట్టిన బిజెపి నేతలు ఎందుకు బీసీ కుల గణన చేపట్టడడం లేదని ఆయన విమర్శించారు బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు మహిళలపై 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగాయన్నారు మనువాద ఎజెండాతో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన చేస్తున్న బిజెపి మనువాద కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలపై పెనుభారాలు మోపుతుందన్నారు.

అంబేద్కర్ ఆశయ పరమవిరోధిగా ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ కూడా పూల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టడం తిలకం దిద్దడం వంటి వాటితో ఆర్ఎస్ఎస్ సామాజిక సమరసత వేదిక, అంబేద్కర్ హిందూ పరిషత్, దళిత హిందూ పరిషత్, బీజేపీ దళిత మోర్చా పేరుతో ఈ కృషి చేస్తున్నది. అంబేద్కర్ తుదిశ్వాస వరకు మనువాద అంతం కోసం కృషి చేశారో ఆయన ఆశయాలకు పరమ విరిధిగా ఉన్న మనువాద శక్తులు కూడా అంబేద్కర్ ను కొనియాడడం అంటే అంబేద్కర్‌ను హైజాక్ చేయడమేనన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం రాజకీయాల కతీతంగా ఐక్య ఉద్యమం చేపడుతామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్యల ఎల్లేష్, నిమ్మల మనోహర్, మాలోతు శంకర్ నాయక్, ధర్మల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఛలో లేబర్ కమిషనరేట్‌ను జయప్రదం చేయాలి

సీఐటీయూ హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు



నవతెలంగాణ-మట్టెవాడ

హమాలీ సంఘ కార్మికులు పోరాటాలు చేస్తేనే శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కుతుందని సీఐటీయూ హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు అన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమపథకాలు అమలు చేయాలని కోరుతూ చేపట్టే ఛలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నా కార్యక్రమం ఏర్పాట్లపై సమావేశాన్ని వరంగల్ కరీమాబాద్ ఉర్సు గుట్ట ప్రాంతంలోని సీఐటీయూ కార్యాలయంలో నలిగంటి అనిల్ అధ్యక్షతన శుక్రవారం సిఐటియు ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఛలో లేబర్ కమిషనర్ కార్యాలయం ధర్నాకు సంబంధించిన హమాలి సంఘం గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో హమాలీలందరికీ భవన నిర్మాణ కార్మికుల వలె సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. 50 కిలోలకు మించిన బరువులను నిషేధించాలని పనిగంటలు పనిభద్రత గుర్తింపు కార్డులు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని ప్రమాదబీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మంది హమాలీలు పనిచేస్తున్నారని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు సివిల్ సప్లై , ఎఫ్‌సీఐ, జీసీసీ మార్కెట్ యార్డ్, కోల్డ్ స్టోరేజీలు, సిమెంట్ గోదాములు కూరగాయలు, పండ్ల మార్కెట్లు, రైస్ ఆయిల్ కాల్ మిల్స్, ఇసుక, కంకర క్వారీలు, రైల్వే, ఆర్టీసీ, గ్రామీణబజార్, ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక రకాల పనులు చేస్తూ రోజుకు 10 నుండి 12గంటలపాటు అనేక రకాల సేవలు హమాలీలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగంలోని మార్కెట్, సివిల్, బేవరేజెస్, ఎఫ్‌సీఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో కాంట్రాక్టు పద్ధతిని ఎత్తివేసి హమాలీ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి మాట్లాడుతూ పని ప్రదేశాలలో హమాలీల కోసం టాయిలెట్లు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఐకేపీ హమాలీలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని తాడు మామూలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంక్షేమ పథకాలు అమలు కోసం హమాలీలంతా ఐక్యంగా ఏప్రిల్ 29న జరిగే ఛలో లేబర్ కమిషనర్ కార్యాలయం అంజయ్య భవన్ హైదరాబాదుకు తరలివచ్చి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు దామెర రమేష్, జిల్లా హమాలి సంఘ నాయకులు కందిరవి, పత్రి సురేష్, వల్లపు అల్లూరి, కందికొండ రాజేష్, వడ్లాల సతీష్, సామల మధు ,నాగేల్లి శ్రీకాంత్, ఎస్‌కే పాషా, జన్ను వంశీ, గొర్రె సుమన్, ఎస్ మధు, రాజేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్

ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ- హన్మకొండ

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం 7 9,10 డివిజన్ల బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వం లో పశ్చిమ నియోజకవర్గంలో 7,9,10 డివిజన్ లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా గా ఉంది అన్నారు.కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథలు ఇంటికి తిరుగుతూ గడప గడపకి వెళ్లి అందించామని అన్నారు.2018 నుండి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నన్ను ఆశీర్వదించి గెలిపించారని నా ఊపిరి ఉన్నంతవరకు మీకు సేవ చేయడమే నా కర్తవ్యమన్నారు. ఎవరికి ఆపద వచ్చినా ఒక్క ఫోన్ కాల్ తో మీ ముందుంటానని అన్నారు. డివిజన్లలోకి ప్రతిపక్ష పార్టీలు ఎవరైనా వస్తే వారిని ప్రశ్నించాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మీరు పాలించే రాష్ట్రాల్లో అమలవుతున్నాయని ప్రశ్నించాలని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్నాయని ఎదిరించి అడగాలన్నారు. కేసీఆర్ చొరవతో 7వ డివిజన్లో సిసి రోడ్లు డ్రైనేజీలు మరమ్మతులకై రూ.22 కోట్లతో, 9వ డివిజన్లో రూ.21 కోట్లతో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. కాజీపేటదర్గాలో కుసురుపాషా చొరవతో మైనారిటీ సోదరుల కోసం ఖాన కూడా ఏర్పటు చేస్తున్నాము అని అన్నారు.

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారందరు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఈ ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలుపొంది జనం మధ్యలో ఉంటున్న నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ అని కొనియాడారు. ఆత్మీయ సమ్మేళనంలో అభివృద్ధి సంక్షేమ పథకాల గుర్తు చేసుకోవడంతో పాటు పార్టీ కార్యకర్తల ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని 9 ఏళ్ల బిజెపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. జరగబోయే శాసనసభ ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు ప్రజలందరూ కూడా సమన్యాయంతో పనిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో దాస్యం వినయ్ భాస్కర్ చేస్తున్న కృషిని ఇక్కడికి వచ్చిన కార్యకర్తలను ప్రజలు చెప్తున్న తీరు చూసి పశ్చిమ నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో కంటికి కనిపిస్తుంది అందుకు వినయ్ భాస్కర్ ను అభినందిస్తున్నానని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మందికి ఆసరా పెన్షన్ అందిస్తున్నామని అన్నారు.ఒక్క డివిజన్ లో 25 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగాయని, ఇక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంత అభివృద్ధి చేస్తున్నామో ఒకసారి ఆలోచన చేయాలి అని అన్నారు.

తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెక్రెటేరియట్‌గా నామకరణం చేసి ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. బిజెపి ఏర్పాటు చేసిన పార్లమెంట్ భవనానికి బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులకు దళిత బంధు కూడా ఏర్పాటు చేసుకున్నామని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది బిజెపి కాంగ్రెస్ నాయకులకు దళితులపై ప్రేమ ఉంటే ఎందుకు దళిత బంధు అమలు చేయలేదన్నారు.అదేవిధంగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నేనున్నా అంటూ మీ మధ్యలో తిరిగే మీ ఆత్మీయ నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్‌ను ఐదవ సారి ఎమ్మెల్యే గెలిపించుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. కార్యక్రమ అనంతరం 7,9,10 వ డివిజన్ల యొక్క 34,03,944 విలువగల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందించారు.

ఈ కార్యక్రమంలో కుడా చెర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజిని కాంత్, మాజీ కార్పొరేటర్ నాయిమ్ పాషా, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్,డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంటు ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు కూడా సహకరించడంసంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు . శుక్రవారం నెక్కొండ జెడ్పీహెచ్ఎస్‌లో మన ఊరు మన బడి కార్యక్రమాల ద్వారా ఏర్పాటు చేసిన మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా రూ.2 లక్షల వ్యయంతో 1992-93 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.1992-1993 ఎస్.ఎస్ సి.బ్యాచ్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు రెండు లక్షల రూపాయలు వ్యయంతో ఆర్ ఓ ప్లాంట్ డొనేట్ చేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కొనియాడారు.పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన సంకల్ప కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కూడా భాగస్వామ్యం అవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ పెట్టడమే కాక ఐదేళ్ల వరకు ప్లాంట్ నిర్వహణ చూసుకోవడానికి ముందుకు వచ్చిన ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు సేవలు అనిర్వచనీయమని చెప్పారు.మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ఈ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు 75 శాతం పూర్తయినవని. సాధ్యమైనంత తొందరలో మిగతా పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, తాసిల్దార్ వెంకన్న,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలి : కమిషనర్ గొడిశాల రవీందర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వ్యాపార వాణిజ్య సముదాయాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు గాను యాజమాన్యాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని సినిమా థియేటర్, రైస్‌మిల్, వాణిజ్య సముదాయ భవనాన్ని అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీరభద్ర రైస్ మిల్, సినిమా థియే టర్ యాజమాన్యాలను వెంటనే ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చుకోవాలని లేనిపక్షం లో సీజ్‌చేస్తామని హెచ్చరించారు. చిట్టి మల్ల కాంప్లెక్స్‌లో ఫైర్ సేఫ్టీ పరికరాల ను యాజమాన్యంచే బిగింపచేశారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రమాదాలు సంభవించి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా యాజమా న్యాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. ప్రజల రక్షణ దష్ట్యా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారులు గోక శ్రవణ్ కుమార్, తుమ్మల విజయకుమార్, విలసారపు కుమారస్వామి, గాయల కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడి మృతి

నవతెలంగాణ-శాయంపేట

బహిర్భూమికి వెళ్లిన వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మరణించిన సంఘటన శుక్రవారం మండలంలోని కాట్రపల్లిగుంటి చెరువులో చోటు చేసుకుంది. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాట్రపల్లికి చెందిన రేణికుంట్ల మల్లయ్య (80) కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం గ్రామ పరిధిలోని గుంటి చెరువు సమీపంలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువుతో పడిపోయాడు. ఉదయం నుండి మల్లయ్య కనిపించకపోవడంతో వెతుకుతున్న కుటుంబ సభ్యులు చెరువువద్దకు రాగా అక్కడ ఉన్న చెప్పులు, టవల్ను చూసి మల్లయ్యకు చెందినవిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మతదేహాన్ని చెరువు నుండి వెలికి తీశారు. మల్లయ్య కుమారుడు రేణిగుంట్ల బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టంకు తరలించి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. మల్లయ్య కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మల్లయ్య మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

దోషుల విడుదల మానవ హక్కులను హరించడమే

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

2002 ఫిబ్రవరి 27న గుజరా త్‌లో కొందరు దుండగులు ఉద్దేశపూ ర్వకంగా సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఎస్-6 భోగికి నిప్పుపెట్టగా 59 మంది అమాయకులు అన్యాయంగా ప్రాణాలు కో ల్పోయిన ఆనాటి సంఘటనలో దుం డగులను గుర్తించి వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించగా నేడు సుప్రీంకోర్టు దోషులకు నాటి సంఘటనలతో సంబంధం లేదని సరైన సాక్ష్యాధారాలు లేవని 8 మంది దోషులను విడుదల చేయడమంటే బాధితులకు అన్యాయం చేసి వారి హక్కులను కాలరాయడ మేనని ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన ఆర్ఎస్ఎస్ ఎజెండాలో భాగంగా మత ఘర్షణలు సష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడి అనేకమంది ప్రాణాలను తీసిన ఆ సంఘటన నేడు దోషుల విడుదలతో ఆశ్చర్యం కలగజేస్తుందనికేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను భయభ్రాంతులకు గురి చేస్తూవారికి అనుకూలమైన తీర్పులను ఇప్పించుకుంటుందని స్వతంత్ర వ్యవస్థ ఐన న్యాయ వ్యవస్థను కూడా కలుషితం చేస్తుందన్నారు. గతంలో బిల్‌కిస్‌భానుపై అత్యాచారం చేసిన 11 మంది దోషులను సత్ప్రవర్తన కింద గుజరాత్‌ప్రభుత్వం ఎన్నికలకు ముందు విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందిందని అన్నారు. మెజార్టీ మైనార్టీ వర్గాల మధ్య బేధాలు సృష్టించి అమాయక ప్రజలను నిర్దాక్షిణ్యంగా చంపిన దోషులను విడుదల చేయడం అంటే ఆర్ఎస్ఎస్ ఎజెండాను దశలవారీగా అమలు చేస్తుంది అని అన్నారు దీనిని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ మనువాద విధానాలకు వ్యతిరేకంగా రాబోవు కాలంలో పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని దానికి కేవీపీఎస్ ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తుందని శుక్రవారం రోజు హన్మకొండ రాంనగర్ లోని కెవిపిఎస్ కార్యాలయం నుండి మంద సంపత్ పిలుపునిచ్చారు.

ప్రయాణికుల పట్ల గౌరవంగా ఉండాలి

ఆర్టీసీ కండక్టర్ల శిక్షణ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీలత



నవతెలంగాణ-హన్మకొండ

ఆర్టీసీబస్సుల్లో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులపట్ల అధి కారులు, ఉద్యోగులు గౌరవంగా ఉండాలని వరంగల్ ఆర్టీసీ రీజి నల్ మేనేజర్ జె.శ్రీలత కోరారు. శుక్రవారం ఆర్టీసీ ఎండి వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు వరంగల్ రీజియన్‌లోని మొత్తం 1620 కండక్టర్లకు శిక్షణా కార్యక్రమం జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ వరంగల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎం జె.శ్రీలత మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా 9 డిపోల నుండి హాజరైన 140 మంది కండక్టర్లను ఉద్దేశిస్తూ సంస్థకు ప్యాసింజరు అతి ముఖ్యమైన వ్యక్తి ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్యను పెంచడానికి ప్యాసింజర్లకు సహకరిస్తూ వారితో గౌరవపూర్వకంగా సంభాషిస్తూ వారి సుఖవంత సురక్షిత ప్రయాణానికి కండక్టర్లు తమ రోజువారి విధులు మరింత నైపుణ్యంతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జడస్టిసి ఎస్ సుధాపరిమల, ఐటీఎం కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ టి.శ్రీనివాస్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి.కృపాకర్ రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎం.మాధవరావు, వి.మోహన్‌రావు, వరంగల్ 1, 2 హనుమకొండ డిపోల మేనేజర్‌లు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో కమలాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొను గోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులంతా దళారులను నమ్మి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060లు, సీ గ్రేడ్‌కు రూ.2040ల మద్దతు ధర కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ లక్ష్మిరాజేందర్, ఎంపీటీసీ ఎరుకల లింగయ్య, ఉపసర్పంచ్ కోడారి స్వప్నరవీందర్, పిఎసిఎస్ సీఈవో చోటే మియా, డైరెక్టర్ బద్దీపడుగు శ్రీలతతిరుపతిరెడ్డి, గణపతి రెడ్డి, సూదాటి వెంకటేశ్వర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, సెంటర్ ఇంచార్జ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతర కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-కాశిబుగ్గ

మే 5న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర కరపత్రాన్ని శుక్రవారం గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ఆవిష్క రించారు. తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల సంఘం వరంగల్ జిల్లా ప్రతినిధి బందం శుక్రవారం మంత్రి సత్యవతి రాథోడ్‌ను హైదరాబాదులోని తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ములుగు జిల్లా రామంజపురంలో వచ్చే నెల 5న జరిగే జాతరకు మంత్రిని ఆహ్వానించారు. అదేవిధంగా జాతర ఘనంగా జరిగేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు స్పందించిన మంత్రి ములుగు జిల్లా కలెక్టర్‌కు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు ఎరుకల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రై కార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జిసి చైర్మన్ వాల్యానాయక్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమ్మయ్య, మానుపాటి రమేష్, జిల్లా నాయకులు రవీందర్, ప్రశాంత్, పూర్ణచందర్, ఇతరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవానికి ఆలయం ముస్తాబు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నిర్మాణం చేసి 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆలయ ఉత్సవాన్ని వైభవంగా జరుపుకోవాలని ఆల య కమిటీ సభ్యులు తీర్మాణించినట్లు గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. మే 23, 24,25 తేదీల్లో ఆలయ బ్రహ్మోత్సవాన్ని జరుపుటకు కమిటీ సభ్యులు నిర్ణయించడంతో అందుకు అనుగుణంగా ఆలయాన్ని సుందరంగా అలం కరిస్తున్నామని, సహకరిస్తున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ బ్రహెహ్మాత్సవానికి మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుమతితో వేసవిలో ఉచితముగా క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహణకు దరఖాస్తులు కోరడమైనదని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి అనిల్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలోని 10 కేంద్రాలలో మే 1 నుండి 31 వరకు 14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత శిక్షణను వివిధ క్రీడాంశాలలో నిర్వహించబడున్నారు. పూర్తి వివరాలతో ఈనెల 25. సాయంత్రం 5 గంటలలోగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ %ూ%.16 నందుగల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించగలరని కోరడమైనది. వివరాలకు ఫోన్ నెంబర్ 9290010949 లో సంప్రదించగలరు.







విద్యా,వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లో ఈనెల 29,30 తేదీలలో జరిగే జిల్లా విద్యా ,వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు పిలుపునిచ్చారు.. శుక్రవారం ఈ సందర్భంగా కురవి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యలయంలో జరిగింది.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. శిక్షణ తరగతులు మహ- బాద్ జిల్లా కేంద్రములో,200 మంది విద్యార్థులు హజరవుతారు అని తెలిపారు..ఈ శిక్షణ తరగతుల వలన ప్రతి విద్యార్థి రాజాకీయ నాయకుడిగా తయారుకావడానికి ఉపయోగపడుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు,మండల అధ్యక్షుడు కొలపాక వీరెందర్ మండల నాయకులు వెంకటేష్,మహేష్,నరేష్,ప్రవీణ్ పాల్గొన్నారు.



బోరు వేసి తాగునీటి సమస్య తీర్చారు

నవతెలంగాణ - చిన్నగూడూరు

మండలంలోని మేష్యు తండా గ్రామం శివారు చిన్న తేజ తండాలో వేసవికాలంతో నీటి ఎద్దడి ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం బోరు పంపు వేయడంతో తండవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీపీ పద్మ వెంకట్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి రాము, ఉపసర్పంచ్ జ్యోతి భాస్కర్, వార్డు సభ్యులు సురేష్, రెడ్డి, తండా నాయకులు కష్ణ, శ్రీను, బద్రు, బాలకష్ణ పాల్గొన్నారు.

వీహెచ్ పీఎస్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - చిన్నగూడూరు

ఈనెల 26వ తేదీన మహబూబాబాద్ లో జరిగే విహెచ్పిఎస్ సభను విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెలగాల వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు రూ.6000 పెన్షన్ పెంచే సాధన కోసం భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశానికి మందకష్ణ మాదిగ హాజరవుతారు అన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్, విహెచ్పిఎస్ మండల ఇన్చార్జ్ వెంకన్న, లాలయ్య, వెంకటయ్య, ఎల్లమ్మ, యాకన్న, రాములు, మల్లయ్య, భార్గవి పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్ : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి కే సముద్రం విచ్చేసి ఈనెల 26వన మహబూబాబాద్ లో జరగబోయే వీహెచ్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశానికి సంబంధించిన కరపత్రం విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ మరియు కేసముద్రం మండల అధ్యక్షులు బిర్రు యుగేందర్ మాదిగ మరియు వికలాంగుల సంఘం నాయకులు బోనగిరి శ్రీధర్, కీర్తి సారయ్య , సింగారపు సునీల్, ఫూల్ సింగ్, రాజా, జన్ను, చంటి, కృష్ణ పాల్గొన్నారు.



ఐదవ రోజుకు చేరిన వీవోఏల సమ్మె

నవతెలంగాణ-బయ్యారం:

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏల సమ్మె శుక్రవారం ఐదవ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో పాల్గొన్న వివోఏలకు కుంజ విజయ అరటిపళ్ళు అందజేయడం జరిగింది. వారికి ఐకెపి వివోఏల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

నవతెలంగాణ-గూడూరు

విఏఓలు చేపడుతున్న నిర్వాదిక సమ్మె ఐదవ రోజుకు చేరింది చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ , చేరుకుని సంఘీభావం తెలిపారు ఈ సమస్యల పరిష్కారం కోసం అండగా ఉంటామన్నారు ఈ సంఘీభావంలో మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చెలుపురి వెంకన్న ,మానుకోట జిల్లా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మెరుగు మల్లయ్య , గూడూరు మండల ప్రధాన కార్యదర్శి రాసముల్ల వెంకటేశ్వర్లు , సీనియర్ నాయకులు పడాల నాగరాజు , వీ ఎ వో ల మండల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత , కోశాధికారి మల్లె పోయిన శ్రీలత , క్లస్టర్ బాధ్యులు ఏ కళ్యాణ్ , కే లక్ష్మయ్య , కే సుగుణ ,కే మల్లేష్ ,వి వెంకటలక్ష్మి , వి రాజు, బి రమేష్ లు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన యూత్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు

కర్ణాటక రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపనర్ గా నియమించబడిన పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నీ గూడూరు మండల యూత్ నాయకులు బుడిగే సతీష్ గౌడ్ హైదరాబాదులోని తన నివాసంలో కలిశారు రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గుడివాడ సతీష్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా అధికార పార్టీ నీ ఆగడాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతూ ప్రభుత్వాన్ని ముచ్చటలు పట్టిస్తున్నారని రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు నిరుద్యోగ యువత కోసం రేవంతన్న చేపట్టి నిరసన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులు విద్యార్థులు రైతులు మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముస్లింలకు రంజాన్ గిఫ్టుల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట పట్టణ 17వ వార్డ్ లో స్థానిక వార్డ్ కౌన్సిలర్ లియాఖ్ల పుష్పలత రెడ్డిలి పట్టణ భారాస యువజన అధ్యక్షులు లియాఖ్ల మురళీధర్ రెడ్డిలి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కాలనీ లోని ముస్లిం కుటుంబాలకు బియ్యం-సెమియా దినుసులను యాళ్ళ మురళీధర్ రెడ్డి కుమార్తె చిన్నారి లియాఖ్ల ఆన్య రెడ్డిలి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సొంత ఖర్చుల తో ముస్లిం కుటుంబాలకి పంపిణీ చేస్తున్నాం అని ముస్లిం సోదరి-సోదరిమణులకు ప్రజలందరికి రంజాన్ శుభాకాంక్షల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర ఎల్లయ్య గారు,కొంపెల్లి నగేష్, నర్సింగ అశోక్, చలువాది ఉపేందర్,ముత్యాల అశోక్,మెప్మా జహీరా,ఆర్పి శ్యామల పాల్గొన్నారు.

మేడే ను ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్లో మేడే ను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల వద్దకు వెళ్లి నేరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ కార్మికులు రక్తం చిందిస్తేనే హక్కులు సాధించబడ్డాయని వాటి పరిరక్షణ కొరకు ఐక్యంగా ఉద్యమించినప్పుడే అవి కాపాడబడతాయని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులు కూడా వెనుకడుగు వేస్తారని ఆ విధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల కొరకై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం కొరకు కూడా పోరాటానికి సంసిద్ధం కావలసిన తరుణం ఆసన్నమైందని ఇదే స్ఫూర్తితో కార్మికులందరూ మే డే లో ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్, సామ వెంకన్న, వేల్పుల వెంకన్న ,సామ ప్రభాకర్ రెడ్డి, ఆంగోతు లక్ష్మణ్, ధారావత్ వీరన్న, ఆది లక్ష్మణ్, ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్ గిరిజన సంఘం మండల నాయకులు బానోత్ మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

• ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శనిగపురం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి మార్నేని వెంకన్న, నాయిని రంజిత్, గద్దె రవి, రాజు, ఉపేంద్రమ్మ, వెంకట్ రెడ్డి, మల్లయ్య, కౌన్సిలర్లు హరిసింగ్, శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

ప్రతీ వార్డును అభివృద్ధి చేస్తాం

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివద్ధి చేస్తానని అన్ని వార్డులకు సమాన సౌకర్యాలు కలిగించడానికి కషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో లోని 9,10 వార్డులలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పర్యటించి కార్యకర్తలు ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి వార్డుకు కేటాయించిన 50 లక్షల రూపాయలతో వార్డులో అభివద్ధి పనుల ఎంపిక కొరకు వార్డుల పరిధిలోని



శనిగపురం పలు తండాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని నమోదు చేసుకొని చేయవల్సిన అభివద్ధి పనులను ప్రజల సమక్షంలో ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి , మార్నేని వెంకన్న, గద్దె రవి, నాయిని రంజిత్, రాజు నాయక్, పద్మం ఉపేంద్రమ్మ వెంకట్ రెడ్డి, తోట మల్లయ్య, బానోత్ రాము, స్థానిక కౌన్సిలర్లు బానోత్ హరిసింగ్, భూక్య శ్రీను, డౌలాగర్ శంకర్, చుక్క శ్రీను పాల్గొన్నారు.

బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

ఐదు సభ్యుల అరెస్టు ఐదు సెల్ ఫోన్లు 8 లక్షల నగదు స్వాధీనం

ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఆన్లైన్ బెట్టింగు పాల్పడిన ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి ఎనిమిది లక్షల నగదును స్వాధీన పరుచుకు నీ ఐదు సెల్ ఫోన్ సీజ్ చేసినట్లు ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు ఎస్పీ కథనం ప్రకారం క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడుతూ యువతను దోచుకుంటూ తప్పుదోవ పట్టిస్తున్న ఐదుగురిని చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసినట్టు తెలిపారు అరెస్టు అయిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంచి చర్ల కు చెందిన కోసం శ్రీనివాస్, ఖమ్మం పట్టణానికి చెందిన చైతన్య మానుకోట పట్టణం ఎన్జీవోస్ కాలనీ చెందిన కాటం సుధాకర్ మానుకోట పట్టణం బెస్త బజారు చెందిన మల్లం వంశీకష్ణ మహబూబాబాద్ పట్టణం బస్టాండుకు చెందిన ఎండి రిజ్వాన్ ఉన్నారు పరారీలో ఉన్న వారి లో గుంటూరుకు చెందిన వంగినేని చిరంజీవి మహబూబాబాద్ కు చెందిన బత్తిని



ఉదయ్ శ్రీకాంత్ యాదవ్ ఉన్నారని ఎస్పీ కలిపారు వారి వద్ద ఐదు సెల్ ఫోన్లు 8 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు

ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సంతోష్, రమేష్, వెంకన్న, కోటేశ్వరరావు, రామకష్ణ, దిలీప్, వీరస్వామి, వీణ,షఫీ సుమన్ నాగరాజు లను అభినందించి, రివార్డ్ అందచేసినట్లు ఎస్పీ తెలిపారు.

సమ్మె పట్ల అసత్య ప్రచారం మానుకోకపోతే ఆగ్రహానికి గురికాక తప్పదు

• సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐకెపి వివోఏలు చేపట్టిన న్యాయబద్ధమైన నిరవధిక సమ్మె పట్ల టిఆర్ఎస్కెవి అనుబంధ విఓఏ సంఘం నాయకులు అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని లేకపోతే విఓఏల ఆగ్రహానికి గురికాక తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం నీలం కష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఐకేపీ వివోఏ జిల్లా స్ట్రగుల్ కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ లు పాల్గొని ప్రసంగిస్తూ గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి అనుకూలంగానే ఉంటూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న విఓఏల బాధలను పట్టించుకోక పోవడం వల్లనే అనివార్య పరిస్థితులలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. వివోఏల పట్ల చిత్తశుద్ధి ఉంటే సమ్మెలోకి కలిసి రావాలి గాని ఇలా తప్పుడు ప్రచారం చేయడం, సమ్మె విచ్ఛిన్నానికి పూనుకోవటం తగదన్నారు. అనేక త్యాగాలు, సకలజనుల సమ్మెలు నిర్వహించడం ద్వారానే తెలంగాణ సాధించుకున్న విషయాన్ని మర్చిపోయి నేడు సమ్మెల పట్ల చులకన భావం ప్రదర్శించడం, హేళనగా మాట్లాడటం అవివేకమన్నారు. జిల్లా వ్యాప్తంగా సమ్మె జరుగుతూ రోజు వారీగా పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, అనేక మంది పెద్దలు, వివిధ రాజకీయ పార్టీలు సంఘీభావం తెలుపుతున్న సమ్మె జరగటం లేదని ప్రచారం చేయడం అంటే వివోఏల సమ్మెను, సంఘీబావాలను కించపరచడమేనని వారు అన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండటానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడటం, సమ్మెలో పాల్గొనకుండా వివిధ రకాలుగా ఒత్తిడికి గురిచేయడం లాంటి చర్యలు మానుకోకపోతే వివోఏల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే సమ్మెనం మరింత ఉధతం చేస్తామని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో విఓఏ యూనియన్ జిల్లా



కన్వీనర్ చింత మౌనిక నాయకులు సుధాకర్, శోభారాణి, లలిత, పవన్, శ్రీలత, వసంత, కుమారి, శ్రీను, అశోక్, హన్మంతు, ఉమారాణి, సైదులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : గ్రామాలలో వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారిని చిన్న చూపు చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దించుడు తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఐకెపి వివో ఎలా సమ్మె చెవిలో పువ్వు పెట్టి నిరసన ఐదవ రోజు చేరుకోవడంతో సిఐటియు మండల శాఖ సంఘీభావం తెలి పే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సర్ప్ కార్యాలయంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ గ్రూపులకు అవగాహన కల్పిస్తూ వారికి సంబంధించిన రికార్డులను రాస్తూ వివో ఏలుగా చాలీచాలని వేతనాలతో సుమారు 20 సంవత్సరాల నుండి వెట్టి చాకిరీ చేయించుకోవడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు బొల్లం ఎల్లయ్య వివోఏల మండల అధ్యక్షుడు గూగులోతు హనుమంతు నాయక్ బాలాజీ శ్వేత ఉష విజయలక్ష్మి హైమావతి సరిత ఉపేందర్ శ్రీను స్వప్న విజయ విజయ రేణుక సుజాత రమేష్ అశోక్ యాకమ్మ బండి మంజుల తదితరులు పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

• తొర్రూరు ఎంపీపీ అంజయ్య పిఎసిఎ చైర్మన్ హరి ప్రసాదరావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు,సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి తో కలిసి పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్నదాతలకు మేలు చేయాలని 'ఏ' గ్రేడ్ రకానికి రూ.2,060, మామూలు రకానికి రూ.2,040 మద్దతు ధర అందచేస్తున్నారని ఈ విషయంలో రైతులెవరూ బయట ధాన్యం అమ్మకాలు చేయకుండా మద్దతు ధర ఎక్కువగా వచ్చే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు. రైతులు వడ్లు ఆరబోసి తాలు లేకుండా 17శాతం తేమ వచ్చేలా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా రైతుల పక్షపాతి అని, రైతులకు 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్



ప్రభుత్వమని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు చేసిన 48 గంటల్లో (రెండు రోజుల్లో)నే వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో నిధుల కొరత ఏ మాత్రంలేదని స్పష్టం చేశారు. రైతులకు మంచి చేసే ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉండగా ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం ఏ మాత్రంలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మురళి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉపాకర్ రెడ్డి,నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

• తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తిరుపతి

నవతెలంగాణ-నెల్లికుదురు

చట్టాలపై అవగాహన కలిగి న్యాయ విజ్ఞాన సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తిరుపతి అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ తోరూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ప్రతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదిగినప్పుడే చట్టాలు అర్థమవుతాయని అన్నారు అందుకోసం ప్రతి విద్యార్థి గురువులు బోధించిన పాఠాలు సక్రమంగా విని ప్రత్యేక శ్రద్ధతో పరీక్షలు రాసి మంచి మార్కులు పొంది ఉన్నంత ఉద్యోగ స్థాయికి ఎంపికై సమాజానికి తోడ్పడాలన కోరినట్లు తెలిపారు అంతేకాకుండా ముఖ్యంగా బాలికలను కొంతమంది మాయమాటలు చెప్పి మోసగిస్తారని అన్నారు అలాంటప్పుడు మీ దగ్గర ఉన్న పోలీస్ స్టేషన్లో పోలీస్ స్టేషన్ సిబ్బందికి మీ పరిస్థితిని వారికి అర్థమయ్యే విధంగా చెప్పి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు ముఖ్యంగా చట్టాలు తిలకపోవడంతోని చాలామంది అవగాహన లోపంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు అందుకోసం మీకు ఈ కార్యక్రమాన్ని చట్టాలపై అవగాహన తీసుకొస్తున్నామని తెలిపారు ముఖ్యంగా బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని



తెలిపారు ఇంకా భూ తగాదాలతో అనేకమంది కేసుల పాలవుతున్నారని అలా కాకుండా చూసుకోవాలని తెలిపారు విద్యార్థిని విద్యార్థులు విచ్చలవిడిగా వాడుతున్నారని అలా కాకుండా మీకు అవసరమయ్యే రీతిలోనే తక్కువ సెల్ఫోన్ ఉపయోగించుకోవాలని తెలిపారు ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే దగ్గరలో ఉన్న పోలీసులకు సమాచారం తెలియజేయాలని అన్నారు సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము ఏఎస్ఐ కందునూరి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయుడు ఖలీదు అహ్మద్ న్యాయవాదులు బాలు లింగాల శ్రీనివాస్ ఘనపురం రామకష్ణ మహిళా పాక అశోక్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు

• పోలీస్ అధికారులు,సిబ్బంది నిరంతరం కృషి చేయాలి
• పెండింగ్ కేసులపై నెల వారి నేర సమీక్ష సమావేశం
• జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా లోని ఆయ పోలీస్ స్టేషన్ల లో నమోదు అవుతున్నా కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వార పారదర్శకమైన విచారణ చేపట్టాలని , కేసు నమోదు నుండి చార్జి షీట్ వరకు ప్రతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించి ఫైనల్ చేయాలనీ లిజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో బాగంగా పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలని, పెండింగ్ లో ఉన్న దొంగతనం కేసులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు ,సైబర్ నేరాల నియంత్రణ గురించి పోలీస్ కళా బందం ద్వారా గ్రామాలలో ప్రజలకు విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్ సిబ్బంది తో నిరంతరాయంగా ప్రోయాక్టివ్ గా గస్తీ నిర్వహించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అదించడానికి అధికారులు, సిబ్బంది నిరంతరం కషి చేస్తూ ఉండాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుని పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి పిర్యాదు పై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు,ఎస్.బీ ఇన్స్పెక్టర్ ఫణిధర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ , సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పరిధి సీఐలు, ఎస్ఐలు ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని మసీదులో రంజాన్ వేడుకను పురస్కరించుకొని ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలోని ఇఫ్తార్ విందులో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తో కలిసి పాల్గొని మాట్లాడుతూ ముస్లింల రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని అన్నారు ప్రభుత్వం వీరికి నూతన దుస్తులను ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు గత పాలకులు ఎవరు పట్టించుకున్న దాఖలు లేవని కెసిఆర్ పాలనలోనే సంబంధ జాతులకు సకల వసతులను కలిగించిన ప్రభుత్వం అధి కేవలం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు ఈ మసీదులోని కబ్రిస్తానుకు ప్రహరీ గోడను నిర్వహించేందుకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను ఒప్పించి త్వరలోనే పనులు చేయించేందుకు కృషి చేస్తానన్నారు నా ఇఫ్తార్ విందుకు సహకరించిన ప్రభుత్వానికి జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు అని మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి మత పెద్ద అబ్దుల్లా మండల కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహమాన్ వెంకటేశ్వరపురం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ నాయకులు పులి రామచంద్ర ఆదిరెడ్డి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

24న ఖమ్మం లో జరిగే నిరుద్యోగ దీక్ష కు వేలాదిగా తరలి రండి

నవతెలంగాణ-గార్ల


ఈ నెల 24న కాంగ్రెస్ అధ్వర్యంలో ఖమ్మం లో జరిగే నిరుద్యోగ నిరసన దీక్షకు నిరుద్యోగులు వేలాది గా తరలి దీక్ష ను జయప్రదం చేయాలని మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ కోరారు. స్దానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటి కొక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన సియం కేసీఆర్ కనీసం ఊరుకి ఒక ఉద్యోగం కూడా ఇవ్వ లేదని ఎద్దేవా చేశారు.రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భతి ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగుల సమస్యల పై జరుగుతున్న ఈ దీక్షలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు టి.కష్ణ గౌడ్, షంషాద్ బేగం,జవహర్ లాల్ నెహ్రూ, కమలా ఉన్నారు.

ప్రభుత్వ టీచర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి...

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అకారణంగా ప్రభుత్వ టీచర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మురళీకష్ణ అన్నారు. శుక్రవారం తొర్రూర్ లో దాడికి గురైన టీచర్ ఉడుగుల వెంకటేశ్వర్లను పరమార్శించి అనంతరం వారు మాట్లాడుతూ, నరసింహుల పేట మండలం పడమటి గూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, గురువారం స్కూల్ కు వెళ్లి విధులు ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి తిరిగి వస్తుండగా తొర్రూర్ మండలం పత్తేపురం గ్రామ శివారులో బాలమైసమ్మ గుడి దగ్గర బండి మీద వస్తున్న సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు బండిని ఆపి అకారణంగా తిట్టి దాడి చేసి కొట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులకు భద్రతా లేకుండా పోతుందని అన్నారు పోలీస్ శాఖ వెంటనే స్పందించి దాడికి పాల్పడినటువంటి వాళ్లను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని టిఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా కమిటీ పక్షాన వారు కోరారు.

రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మూడవ రాష్ట్ర మహాసభ గోడపత్రికను రజకవృత్తిదారుల సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29న జనగామలో నిర్వహించనున్న రజక వత్తిదారుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని రజక సోదరులకు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వారసులైన రజకులు సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విన్నవించారు. రజకులు ఐక్యతగా ఉంటూ హక్కుల సాధనకై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం నాయకులు భూమ రంగయ్య, దూదిగాని లింగయ్య, లొంక ఐలయ్య, చిట్యాల సమ్మయ్య, మచ్చ సత్యం, మచ్చ నీలయ్య, మచ్చ రమేష్, కనుకయ్య, వెంకన్న, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సర్పంచ్ విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అనంతారంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సర్పంచ్ దంపతులు తౌటి శ్రీలతదేవేందర్ శుక్రవారం రూ.20,016లు విరాళంఅందజేశారు. ఈసంద ర్భంగా స్థానికులు దేవేందర్ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రతన్,నాయకులు బిక్షపతి, యుగేందర్,కన్నయ్య, ఏవైఎస్ అధ్యక్షులు కార్తీక్, రమేష్, నరేందర్, సుధాకర్,సాంబరాజు, సునీల్ తో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లలు మొబైల్స్ వీడి పుస్తకాలు పట్టాలి

సెలవుల్లో లీడ్ లైబ్రరీ 'హగ్ ఏ బుక్' చాలెంజ్'

నవతెలంగాణ-నర్సంపేట

లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'హగ్ ఏ బుక్ ఛాలెంజ్' పోస్టర్ ను సీఐ పులి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయాన్ని మొబైల్, కంప్యూటర్ స్క్రీన్ లకు కేటాయించడం ద్వారా ఆరోగ్యం పాడవుతుందని, వేసవి సెలవుల్లో పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజానికి ఉపయోగపడేలా జ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నా రు. చాలా మంది పిల్లలు, పెద్దవాళ్లు కూడా మొబైల్ కి బానిసలుగా మారుతుం డడం గమనిస్తున్నామన్నారు. జ్ఞానాన్ని మించిన సంపద లేదని, విద్యార్థులు ఈ సెలవు దినాలను గ్రంథాలయాలకు, పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి వినూత్నంగా రూపొందించిన హగ్ ఏబుక్ ఛాలెంజ్‌మంచి ఆలోచన అభినందనీయమన్నారు.ఈ కార్యక్ర మంలో లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, నవీన్, ప్రసాద్, వివేక్ పాల్గొన్నారు.

అల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కాజీపేట



ఆర్చ్ బిషప్ జాన్ మార్కండేయ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఉచిత కుట్టు మెషిన్, కంప్యూటర్ ట్రైనింగ్, మినరల్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించి, 60 ముస్లిం కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫాఒమేగా హెల్పింగ్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సహాయ సహకారాలు అందించడం అభినందించే విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్స్ ఆర్చ్ బిషప్ జాన్ మార్కండేయ, బ్రదర్ నిఖిల్, కాజీపేట సీఐ సార్ల రాజు, 47 వ డివిజన్ కార్పొరేటర సంకు నర్సింగ్,బిఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, సోనీ,జుబేర్, వినయ్, కుమార్, సుంచు కష్ణ, గబ్బెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీడీలు లేకుండా మీటర్లు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని పంతిని గ్రామానికి చెందిన దళితులు ఎమ్మెల్యే ఆరూరిని వాసం వద్ద కలిసి దళితులకు డిడిలు లేకుండా చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఏఈ,డీఈ లను వివరణ కోరగా వారు మాట్లాడుతూ దళితవాడలో కచ్చితంగా మీటర్లు తీసుకుని కరెంట్ వినియోగించుకోవాలని ప్రభుత్వం నుండి ఒత్తిడి ఉందన్నారు. అందుచేతనే దళితవాడలో కరెంట్ కరెంటు చేసామని డిడి రూపంలో రూ.1000లు చెల్లించి 101 యూనిట్లు విద్యుత్తు దళిత కుటుంబాలు వినియోగించుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు. దీనిపై దళిత కుటుంబాలు పూట గడవడమే కష్టంగా ఉంది ఇప్పుడు మమ్మల్ని డీడీల కట్టమని, మీటర్లు బిగించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కలిసి దళితులకు డిడిలు లేకుండా అధికారులతో మాట్లాడి కరెంటు సరఫరా చేయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను ప్రారంభించిన తాసిల్దార్ డీఎస్ వెంకన్న, సిఐ హతి రాం నాయక్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి. అనంతరం తాసిల్దార్ డి ఎస్ వెంకన్న నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడం సురేష్ ను ఆటో యూనియన్ సభ్యులను అభినందించారు.

హసన్‌పర్తి : మండలంలోని అనంతసాగర్‌లో ఓమహిళ తన భర్త జ్ఞాపకార్థం బాలవికాస సాంఘీక సేవా సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అనంతసాగర్‌కు చెందిన అంబాల రమేష్ ఇటీవల మృతి చెందగా ఆయన సతీ మణి అంబాల రజిత బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జలదానం కార్యక్ర మంలో భాగంగా ముందుకు వచ్చి గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు రమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేణిగుంట్ల బిక్షపతి తండ్రి మల్లయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించారు. విషయం తెలుసుకున్న వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఒంటేరు వనమ్మ వీరస్వామి, ఎంపిటిసిలు అజ్మీర ఉమా రఘుసింగ్, వావిలాల వేణుగోపాల ప్రసాద్, నాయకులు పొడమేకల సంపత్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులకు శిక్షణ


నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాల యంలో శుక్రవారం వరి ధాన్యం కొను గోలు కమిటీ సభ్యులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిఆర్‌డిఓ గొట్టే శ్రీనివాస్ కమిటీ సభ్యులకు విధులు, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాల నిర్వహణ సక్ర మంగా నడవడానికి కమిటీ సభ్యులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ, అవగాహన కార్యక్రమంలో డీపీఎం భవాని, ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి, ఎంఎస్ అధ్యక్షురాలు, సీసీ కాంతయ్య రమాదేవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతోనే మీ ఇంటికి వెలుగు

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగుతోనే మీ ఇంటికి వెలుగు లభిస్తుందని ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాల్యాతండా సర్పంచ్ బోడ సుజాత అన్నారు. జీపీ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడారు.కంటి సమస్యలున్న ప్రతీ ఒక్కరు నేత్ర పరీక్షలు చేయించుకోవాలని,అలాగే ఉచిత వైద్య సేవలే కాకుండా, మందులు,అవసరమైన వారికి కంటిఅద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్య నాయక్, గ్రామ పెద్దలు,స్థానికులు,వైద్య బందం,స్థానిక ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన చెట్టును తొలగించే వారేరి...!

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మాందారిపేట నుండి పరకాలకు వెళ్లే నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉన్న వృక్షం గురువారం రాత్రివీచిన భారీ ఈదురు గాలులకు రోడ్డుపై నేలకూలింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై చెట్టు అడ్డంగా పడినప్పటికీ సమీప గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బంది, ఆర్అండ్‌బి సిబ్బంది రోడ్డుపై పడిన చెట్టును తొలగించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్ అండ్ బి సిబ్బందితో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

రైతులను కాపాడుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం





నవతెలంగాణ-నల్లబెల్లి

రైతులను కాపాడుకోవడమే బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గత సంవత్సరం జనవరిలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన మండలంలోని ముచింపుల, కన్నరావుపేట, నారక్కపేట గ్రామాలలోని రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను కాపాడుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక జీవో42 ను ఏర్పాటు చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించారని అన్నారు. ముచ్చింపుల కన్నరావుపేట నారక్కపేట గ్రామాలలోనీ 2021 మంది రైతులకు, 2374 ఎకరాలకు గాను ఒక కోటి 9 లక్షల రూపాయల విలువ కలిగిన చెక్కులను నేడు రైతులకు అందించారు. రైతులు రెండు పంటలు పండించుకోవడానికి పుష్కలంగా గోదావరి జలాలను మండలంలోని రంగయ్య చెరువుకు, పాకాల చెరువుకు పంపు చేసి గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగానని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట నియోజకవర్గంలో యాసింగి పంటలు సమద్ధిగా పండుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత నెలలో కురిసిన అకాల వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు కెసిఆర్ ఎకరాకు పదివేల రూపాయలు అందిస్తామని భరోసా ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని వీటిని కూడా త్వరలో రైతులకు అందిస్తామని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నష్టపరిహారం అందించే కార్యక్రమానికి నష్టపోయిన రైతులు తక్కువ హాజరవడంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు కార్యక్రమానికి రాలేదన తెలపడంతో మండల వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాలని అధికారులను మందలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ గోనెల పద్మ నరహరి, క్లస్టర్ బాధ్యులు పాలెపు రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, పింగిలి శివాజీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎక్కువ సంఖ్యలో రైతులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ చేసిన చల్లా

దామెర : శుక్రవారం దామెర మండలంలోని పులకుర్తి గ్రామ రైతు వేదికలో గత సంవత్సరం జనవరిలో అకాల వర్షానికి వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పరకాల నియోజకవర్గం లో 632 ఎకరాలలో పంట నష్టం జరిగిందన్నారు. 6043 మంది రైతులకు రూ.3.03 కోట్లపైగా నష్టపరిహార నిధులు మం జూరైనట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి రాష్ట్రవ్యాప్తంగా దెబ్బ తిన్న పంటలకు కూడా ప్రభుత్వము రూ.151 కోట్లు ప్రభుత్వం నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. 2022లో మండలంలో దెబ్బతిన్న మిర్చి పంటలకు 440 మంది రైతులు 270 ఎకరాలకు గాను 14,61240 రూపాయలు మొక్కజొ న్న 538 ఎకరాలకు 437 మంది రైతులకు 18 లక్షల 93,512 రూపాయల విలువైన చెక్కులను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ ,మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, ముదిగొండ కష్ణమూర్తి, సర్పంచ్ గోవిందు అశోక్ రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు రాజేందర్, యాదగిరి

పంచాయితీ కార్యదర్శులను బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకులు మేడ యాదగిరి, రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. వారు మాట్లాడుతు పంచాయితీ కార్యదర్శుల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు తప్ప కనీసం రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజ సంమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే రెగ్యూలరైజ్ చేయాలనీ అన్నారు. లేని పక్షంలో పంచాయతీ కార్యదర్శులందరం ఆందోళన చేస్తామని అన్నారు. తలకు మించిన భారాన్ని మోస్తున్న పంచాయితీ కార్యదర్శులను చిన్న చూపు చూడడం తగదని అన్నారు. అన్ని మండల కేంద్రమంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాము ప్రభుత్వం దిగి రాకుంటే ఆందోళన కార్యకమాలను ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయితీ కార్యదర్శుల నాయకులు బుచ్చిరెడ్డి, నాగేల్లి సంపూర్ణ, శ్రీకాంత్, లావణ్యక్రాంతి, సజన, అరుణ, మోహన్ రావు,జితేందర్, అనూష, సతీష్, రవికుమార్ 16గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



మన బస్తి మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ వంగపహాడ్ ప్రాథమిక పాఠశాలలో రూ.33,42,015లతో అలాగే 65వ డివిజన్ దేవన్నపేట ప్రాథమిక పాఠశాలలో రూ.12,59,063లు మొత్తం రూ.46,01,078 లతో చేపట్టిన అభివద్ధి పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ మన బస్తి మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మనబస్తి-మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానోతు కల్పనాసింగులాల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్‌యాదవ్, దోమ కొంర్నేలు, పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, బొమ్మగాని వెంకటేష్‌గౌడ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎవరిపై వ్యక్తిగత కక్షలు లేవు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాజకీయంగా ఎవరిపై వ్యక్తిగత కక్షలు లేవని సొసైటీ చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం విశాల శాఖ సంఘంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గం రూ.2 .52 కోట్ల అవినీతికి పాల్పడిన కేసు కోర్టులో నడుస్తుందన్నారు. మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. ఆయన అభివద్ధి చేస్తే అప్పులు ఎలా అవుతాయన్నారు. ఆయన అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కోర్టు తీర్పు ప్రకారం కట్టుబడి ఉంటామని తెలిపారు. ఆయనపై తమకు గాని తమ పాలకవర్గాన్ని ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవని తెలిపారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పాలకవర్గంలోకిని సూరయ్య ముప్పు మహేందర్, రాజిరెడ్డి, కాగితపు శ్రీనివాస్, రమ, గోపి శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాటర్ ప్లాంట్ కోసం ఏడు లక్షలతో కొనుగోలు చేసిన, టాటా ఏస్ వ్యాస్ ను చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ప్రారంభించారు.

24 నుండి జిల్లాలో 'భట్టి'పాదయాత్ర

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 24 నుండి హన్మకొండ జిల్లాలో జరిగే సీఎల్పీ. నేత మల్లీ భట్టి విక్రమార్క పాదయాత్ర గురించి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జి బి. శోభారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బి.శోభారాణి, నాయిని రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క హాత్ సే హాత్ జోడో యాత్ర ఈ నెల 24న హన్మకొండ జిల్లాకు రానుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రం లో బిజేపి ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసేందుకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకే ఈ జోడో యాత్ర అన్నారు.

భట్టి విక్రమార్క రూట్ మ్యాప్

ఈనెల 24 కమలాపూర్ నుండి ప్రారంభమై కనపర్తి, శంభునిపల్లి, గుంటూర్ పల్లి, ఆరేపల్లి, బావుపేట క్రాస్ రోడ్, (లంచ్) ఎల్లాపూర్, హసన్ పర్తి (కార్నర్ మీటింగ్), కాకతీయ యూనివర్సిటీ కి చేరుకుంటారు. (నైట్ హాల్ట్ కాకతీయ యూనివర్సిటీ) 25న ఉదయం కాకతీయ యూనివర్సిటీలో మేధావులతో, విద్యార్థి నేతలు, ఉద్యమకారులతో సమావేశం అనంతరం మధ్యాహ్నం పత్రికా విలేఖరుల సమావేశం, సాయంత్రం 4 గంటలకు కాకతీయ యూనివర్సిటీ నుండి యాత్ర ప్రారంభమై రంగ్ బార్ పక్క గల్లి 80 ఫీట్ రోడ్, ఎమ్మార్వో ఆఫీస్, తిరుమల జంక్షన్, సుబేదారి పోలీస్ స్టేషన్, కలెక్టర్ ఆఫీస్, (ఫాతిమా నగర్ కార్నర్ మీటింగ్), కాజిపేట్, మెట్టుగుట్ట టెంపుల్ కు చేరుకుంటారు (నైట్ హాల్ట్ మెట్టుగుట్ట టెంపుల్). 26న మెట్టుగుట్ట టెంపుల్ నుండి యాత్ర ప్రారంభమై ధర్మసాగర్, ముప్పారం, నారాయణగిరికి చేరుకుంటారు. (నైట్ హాల్ట్ నారాయణగిరి) 27న నారాయణగిరి నుండి యాత్ర ప్రారంభమై వేలేర్ కు చేరుకుంటారు (నైట్ హాల్ట్ వేలేర్).

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, ఏబీసీసీ ఎస్‌సి డిపార్టుమెంటు కన్వీనర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా ఎస్సీ డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణల గ్రామసభ



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వరల్డ్ క్రియేటివ్ అండ్ ఇన్నోవేషన్ డే సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీరాజ్ అండ్ గ్రామాల అభివృద్ధి శాఖ వరల్డ్ క్రియేటివ్ అండ్ ఇన్నోవేషన్ డే (21 ఏప్రిల్ 2023) జరుపుకొనుటకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరల్డ్ క్రియేటివ్ అండ్ ఇన్నోవేషన్ డే సందర్భంగా గ్రామ సభ ద్వారా గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను చర్చించి, ప్రజల నూతనమైన శైలిలో ఆలోచనలు చేసి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని తెలిపారు. గ్రామ సభ ద్వారా చర్చించిన సమస్యలలో భాగంగా వరి ధాన్యం గోనెసంచులలో నింపుటకు గాను ఆధునీకరమైన పద్ధతులలో పరికరాలు కొనుగోలు చేసి ఉపయోగించాలని ఆమోదం చేశారు. అనంతరం బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేసి బాలల హక్కులను, విధులను గుర్తించి వాటి పరిష్కారానికి కషి చేయాలని తెలిపారు. సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, బిల్ కలెక్టర్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాములు, పార్ట్ టైం బిల్ కలెక్టర్ రవిబాబు, వార్డ్ నెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరూరికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో దేవగౌడ సంఘం ఆరాధ్య దైవం శ్రీవనం ఎల్లమ్మ తల్లి-జమదగ్ని మహర్షి కల్యాణం, ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఏప్రిల్ 21 న మొదలై ఏప్రిల్ 26 వరకు జరుగునున్నాయి. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌లను గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను గౌడ సంఘం నాయకులు సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, నాయకులు సుమన్, పరమేశ్వర్, సదానందం, శంకర్, భూపాల్, రాజయ్య, శంకర్,రాజు, రమేష్, ఓదెలు, సుధాకర్, సదానందం, రాజు, నాగరాజు, సాంబరాజు, నవీన్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు ముల్కనూరి వెంకటేష్ తండ్రి వెంకటనర్సు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట దళిత మోర్చా మండల అధ్యక్షులు మంద సురేష్, నాయకులు దాసరి రాజమౌళి, రాకేష్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రవీందర్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజక వర్గంలోని దేవన్నపేట ఎస్సీ కాలనీలో శుక్రవారం కొత్తపెల్లి కొమురయ్య మతి చెందగా మతుని కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు చుంచు రవీందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కొమురయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.మతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలకోటి సుధాకర్, చుంచు సత్యం, చుంచు సురేష్,రాజేష్, సందెల కరుణాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహుకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవస్థానానికి మైక్ సెట్ ను సామాజిక కార్యకర్త కంది కష్ణ చైతన్య రెడ్డి శుక్రవారం హనుమాన్ మాలదారులకు అందజేశారు. హనుమాన్ ఈ సందర్భంగా పూజలో పాల్గొని మాట్లాడారు. ధైర్యానికి ప్రతిరూపమైన దేవుడు తన గుండెల్లో సీతారాములను నిలుపుకున్న గొప్ప భక్తు డని , దుష్టశక్తులను వణుకు పుట్టించే బలవంతుడు ఆంజనేయ హనుమంతునికి నా చిరుకానుక అన్నారు. రాజు , రాజు, శ్రీనివాస్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరెడ్డి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి సందర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు దూదిపాల మోహన్ రెడ్డి, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

నవతెలంగాణ-కాశిబుగ్గ



సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చునని మిల్స్ కాలనీ ఎస్ఐ శ్రీలత అన్నారు. వెంకట్రామ జంక్షన్ సమీపంలోని దయానంద కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను శుక్రవారం మిల్స్ కాలనీ ఎస్ఐ శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరల నియంత్రణతో పాటు నేరస్తులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, ప్రతి ఒక్కరు తమతమ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దయానంద కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మీసాల ప్రకాష్, కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి జివి రవికుమార్, వెంకటేశ్వరరావు, అహ్మద్, సులేమాన్, శంకర్, శ్రీకాంత్, షకీరా, కాంతమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో యువతి అదృశ్యం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన అల్లే రాజు కూతురు అల్లే ప్రత్యూష (22) సోమవారం సాయంత్రం కూరగాయలకు మార్కెట్ కు వెళ్లేస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో తన కూతురు ఆచూకీ కోసం స్నేహితులను, బంధువులను అడిగి తెలుసుకున్న ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం పోలీస్‌స్టేషన్లో నా కూతురు కనపడడం లేదని ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ తెలిపారు.

ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఏపీడీ



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీడి సాయి చరణ్ పరిశీలించారు. అనంతరం వారు కూలీలతో మాట్లాడుతూ కూలీలకు నిర్దేశించిన కొలతల ప్రకారం పూర్తిస్థాయిలో పనిచేస్తేనే రోజువారి కూలి 250 నుండి 270 రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి పులి స్రవంతికి సూచించారు. ఉపాధి హామీ కూలీలు అనుకొని ప్రమాదాలకు గురైనప్పుడు ప్రథమ చికిత్స అవసర నిమిత్తం కిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కొత్తూరు, రంగాపురం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాని, ఈసీ అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సోనీ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, కారోబార్ యాకయ్య, తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సుజాత విద్యానికేతన్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాంకర్ణ అధ్యక్షతన సెంటినరి బాప్టిస్టు చర్చి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, చర్చి ఫాదర్ జాన్సన్, ఏఎంసీ డైరెక్టర్ చికిలం రాజేశ్వరరావు, చర్చి ఉపాధ్య క్షుడు ఇమ్మడి సుధాకర్, సెక్రటరీ సురేందర్, ట్రెజరర్ ప్రేమ్‌కుమార్, వీసం సురేం దర్‌రెడ్డి, పిట్టల కుమారస్వామి, బోడ యుగంధర్, బొక్కా కుమార్, కరుణాకర్ రెడ్డి, బండి రజనీకర్, ప్రేమ్ కుమార్, మేకల విలియం, జన్ను చేరాలు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, జూపాక నాగరాజు, శృతి విద్యార్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడిగా గొడిశాల నవీన్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

జాతీయ మాల మహానాడు తొర్రూరు డివిజన్ అధ్యక్షుడిగా మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గొడిశాల నవీన్ ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియమించారు. ఈ సందర్భంగా గొడిశాల నవీన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంఘం బలోపేతం కోసం మరింత కషి చేస్తానని,దళితుల ఐక్యత కోసం పనిచేసి అంబేద్కర్,పూలే ల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాననిఅన్నారు. నాపై నమ్మకంతో తొర్రూరు డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్,జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య,జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల మహేష్, సంఘం రాష్ట్ర,జిల్లా మండలం నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.







26న మహబూబాబాద్‌లో జిల్లాస్థాయి జనజాతర

నవతెలంగాణ-మహబూబాబాద్

మనువాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ కోసం పూలే అంబేద్కర్ జన జాతరలు ఏప్రిల్ 26న మహబూబాబాద్‌లో ప్రారంభించనున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి తెలిపారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో జరిగిన సమావేశంలో కెవిపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ పూలే అంబేద్కర్ జన జాతరను ఆట మాట పాటతో పాటు వివిధ కళారూపకాలు కార్యక్రమాలతో పాటు ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల పెద్దలు లిబార్గుల లక్ష్మణ్ గౌని వెంకన్న యమగాని వెంకన్న ఆంగోతు వెంకన్న పిట్టల వెంకన్న పయ్యావుల మల్లయ్య బెల్లి రామకష్ణ మండ విక్రమ్ గౌడ్ మందుల మహేందర్ చారు ఆజాద్‌లి పాల్గొన్నారు.

మే నెలాఖరులోపు దళితబంధు గ్రౌండింగ్ పూర్తి చేయాలి



రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

మే నెల చివరి నాటికీ దళతబందు పథకాన్ని గ్రౌండింగ్ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మీటింగ్ హాలులో హుజూరాబాద్ నియోజక వర్గం, కమలాపూర్ లోని దళితబంధు లబ్దిదారుల గ్రౌండింగ్ ప్రక్రియ, యాసంగి వరి ధాన్యం కొనుగోలు పై కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు లబ్దిదారులకు గ్రౌండింగ్ మే31 వరకు పూర్తిచేయాలని,యూనిట్ల ఎంపికలో ఆలస్యం జరగకుండా మున్సిపల్ కమీషనర్లు, క్లస్టర్ అధికారలు, యంపిడిఓలు త్వరితగతిన పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లబ్దిదారులకు యూనిట్ల ఎంపికపై స్పష్టమైన అవగాహనను కల్పించాలని సూచించారు. ఎప్పటి కప్పుడు లబ్దిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. దళితబంధు లబ్దిదారులు పొందినవాహనాల తాత్కాలిక రిజిస్ట్రేషన్ అయిన వాటిని పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. లబ్దిదారులలో ఎంత మంది బ్యాంక్ కు దరఖాస్తులు సమర్పించారు, సమర్పిం చిన వాటిలో ఎంతమంది దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయి అనిఒకవేళ తిరస్కరిస్తే కారణాలేమిటి అని బ్యాంకర్లతో అధికారులు సమావేశమై చర్చించాలన్నారు. మళ్లీ తిరిగి దరఖాస్తు చేయించాలని సూచించారు.. పెండింగ్ యూనిట్‌ల గ్రౌండింగ్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.రైతులకు కొనుగోలుకేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేయాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్ళు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టెంట్ సౌకర్యం, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, తూకం, తేమ శాతం కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులతో సిద్ధంకావాలని, కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించేలా రవాణా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో కొనుగోళ్లువేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డిఎ పిడి శ్రీనివాస్‌కుమార్,ఎడిఎ దామోదర్,ఎస్ సి కార్పొరేషన్ ఈ డి మాధవిలత, మార్కెటింగ్ అధికారి సురేఖ, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి పాల్గొన్నారు.

మావోయిస్టు, సానుభూతిపరుడి అరెస్ట్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నిషేధిత మావోయిస్టు పార్టీ దండకారుణ్య స్పెషల్ జోనల్ సభ్యుడితో పాటు కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు ఒక సానుభూతిపరుడుని సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. వీరినుండి 21వేల రూపాయల నగదు, విప్లవ సాహిత్యం, ఒక పెన్ డ్రైవ్, ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో 1. మూల దేవేందర రెడ్డి అలియాస్ మాధవ్ అలియాస్ కరప అలియాస్ నందు, వయస్సు 63, తండ్రి పేరు వామన రెడ్డి, గ్రామం బబ్బేరు చెలుక, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దండకారుణ్య స్పెషల్ జోనల్ సభ్యుడితో హెూదాలో సెంట్రల్ టెక్నికల్ విభాగంలో టీం సభ్యుడిగా పనిచేస్తున్నాడు. 2. గుర్రం తిరుపతి రెడ్డి, వయస్సు 53, తండ్రి పేరు లక్ష్మా రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి, వికాస్నగర్, హనుమకొండ జిల్లాకు చెందినవాడు. ప్రస్తుతం కేంద్ర కమిటీ సభ్యుల సానుభూతి పరుడిగా పనిచేస్తున్నాడు.

మూల దేవేందర్ రెడ్డి ప్రస్థానం

తన స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి వరకు చదువుకున్న దేవేందర్ రెడ్డి 1978 సంవత్సరంలో అప్పటి పీపుల్స్వార్ రాడికల్ విభాగం సిటీ ఆర్గనైజర్ పోరెడ్డివెంకటరెడ్డి ప్రసంగాలు, పీపుల్స్ వార్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన దేవేందర్ రెడ్డి కొంతకాలంపాటు పీపుల్స్‌వార్ పార్టీ సానుభూతిపరుడిగా పనిచేసి సిఓ వెంకటరెడ్డి ప్రోత్సహంతో 1982 సంవత్సరంలో సిరిపూర్ దళ సభ్యుడిగా చేరాడు. అసమయంలో ప్రస్తుత కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న సిరిపూర్ దళ కమాండర్గా వ్యవహరించారు. మూడు సంవత్సరాల పాటు సిరిపూర్ దళం పనిచేసిన దేవేందర్ రెడ్డిపలు విధ్వంస, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు. అనంతరం 1985 సంవత్సరంలో అప్పటి డి.సి.యం కటకం సుదర్శన్ ఆలియాస్ అనంద్ ఉత్తర్వుల మేరకు దేవేందరను ఆహేరి దళంకు బదిలీ చేసారు. 1987 సంవత్సరంలో దళ సభ్యురాలు ఆత్రం బయ్యక్క అలియాస్ జ్యోతిని వివాహం చేసుకున్నాడు. 1988 సంవత్సరంలో పార్టీ ఆదేశాల మేరకు అహేరి దళం డిప్యూటీ కమాండర్ ను, 1989 సంవత్సరంలో మహారాష్ట్ర ఏరియా దళానికి డిప్యూటీ కమాండర్ పనిచేసాడు.

1994 సంవత్సరంలో పీపుల్స్‌వార్, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో దేవేందర్ రెడ్డి భార్య జ్యోతి మరణించింది. 1995 సంవత్సరంలో మాడ్ ఏరియా కిస్కోడా దళ కమాండర్గా పనిచేసే సమయంలో దేవేందర్ రెడ్డికి సెంట్రల్ టెక్నికల్ కమిటీ సభ్యుడైన రమణతో పరిచయం అయింది. ఈ పరిచయంతో పార్టీ నాయకత్వం 1996 సంవత్సరం లో దేవేందర్‌రెడ్డిని డిసియం సభ్యుడి హెూదాలో దండకారుణ్య ప్రాంతంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కమాండర్ 2003 సంవత్సరం వరకు పనిచేసాడు. టెక్నికల్ డిపార్ట్మెంట్ కమాండర్ గా పనిచేసిన సమయంలో దేవేందర్ రెడ్డి సూమారు 850 పైగా తుపాకులను తయారు చేసి పీపుల్స్ వార్ పార్టీ అందజేసాడు. ఇదే సంవత్సరంలో మహిళ దళసభ్యురాలైన దేవియా హుస్సేండి అలియాస్ రూపిని దేవేందర్ రెడ్డి రెండో వివాహం చేసుకున్నాడు. 2007లో దేవేందర్ రెడ్డి, తన భార్య మరికొద్దిమంది దంకారుణ్య కమిటీ సభ్యులతో కల్సి తయారు చేసిన తుపాకులను చర్ల మీదుగా దండకారణ్యంకు వెళ్ళుతుండగా పోలీసులకు పట్టుబడి 2009లో వరంగల్ సెంట్రల్ జైలుశిక్షను అనుభవించాడు.

జైలు నుండి విడుదల అనంతరం దేవేందర్‌రెడ్డి తన భార్య రూపితో కల్సి తిరిగి అజ్ఞాతంలోకి వెళ్ళాడు. 2010 సంవత్సరంలో సెంట్రల్ కమిటీ అదేశాల మేరకు పీపుల్స్వార్ దళాలకు కావాల్సిన 12బోర్, పాయింట్ 303 తుపాకులను తయారుచేసి పార్టీకి అందజేసాడు. 2011 సంవత్సరంలో పార్టీ ఆదేశాల మేరకు దేవేందర్ రెడ్డి దంపతులను సౌత్ మరియు వెస్ట్ బస్టర్ ప్రాంతాలకు బాధ్యులుగా చేస్తూ బదిలీ అయి 2017సంవత్సరం ఫిబ్రవరి మాసం వరకు పనిచేసారు. ఇదే సమయంలో దేవేందర్ రెడ్డి వివిధ రకాల తుపాకులు, మందుపాతరలు, రాకెట్ లాంచర్లు తయారు చేసి దళాలకు అందించడంలో కీలకంగా నిలవడంతో ఇతనిని పార్టీ అధిష్టానం దండకారుణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా నియమించింది.

ఇప్పటి వరకు దేవేందర్ రెడ్డి ప్రస్తుతం కేంద్ర విభాగానికి చెందిన సభ్యులతో పాటు, దండకారుణ్య, నార్త్ జోన్కు చెందిన కీలక మావోయిస్టు నాయకులతో పనిచేసాడు. గత కొద్దికాలంగా దేవేందర్ రెడ్డికి కంటిచూపు సమస్య రావడంతో తెలంగాణ రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు కంటి చికిత్స కోసం హైదరాబాద్ వెళ్ళుతున్న క్రమంలో దేవేందర్ రెడ్డి సానుభూతిపరుడు తిరుపతి రెడ్డితో కల్సి సుబేదారి బస్ స్టాప్ వద్ద పోలీసులకు చిక్కారు.

మూల దేవేందర రెడ్డి పాల్పడిన నేరాలు

పోలీసులకు చిక్కిన దేవేందర్ రెడ్డి పార్టీ అధినాయకత్వతంతో పాటు ప్రస్తుత కేంద్ర మరియు రాష్ట్ర నాయకులతో కల్సి 33కి పైగా నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో ప్రధానంగా 2010 సంవత్సరంలో నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్, హిడుమ మరో మూడు వందల మంది మావోయిస్టులతో కల్సి ఛత్తీసఘడ్ రాష్ట్రం సుకమా జిల్లా చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిమెట్ల అటవీ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న సిఆర్‌పిఎఫ్ పోలీసు బందాలపై విచక్షణా రహితంగా కాల్పులు జరిగి 75 మంది సిఆర్పిఎఫ్ పోలీసులకు హత్య చేసి వారి నుండి తుపాకులను ఎత్తుకెళ్ళిన సంఘటనలో కీలక నిందితుడు. అలాగే నారాయణపూర్ జిల్లా దౌడాయి పోలీస్ స్టేషన్ పరిధిలో 27మంది పోలీసులు, 2011 సంవత్సరంలో దంతేవాడ జిల్లా బూరుగూడ ఆటవీ ప్రాంతంలో ఏడుగురు సిఆర్పిఎఫ్ పోలీసులు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతరతో పేల్చిహత్య సంఘటన, 2012లో బాసనగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పోలీసులు, 2013 సంవత్సరంలో దమ్ముగూడెం వద్ద హెూంగార్డ్. ఇదే సంవత్సరంలో ఆవులపల్లి పోలీస్ స్టేషన్పరిధిలో నలుగురు పోలీసులు, 2014లో సుకుమా జిల్లా తొంగ్పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 మంది సిఆర్పిఎఫ్, నలుగురు సివిల్ పోలీసులు, 2016లో దంతేవాడ జిల్లా, కౌకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురు సిఆర్పిఎఫ్ పోలీసులు, 2017లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని 11మంది సిఆర్ఎఫ్, ఇదే సంవత్సరంలో చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలో 25 మంది పోలీసులు, 2018 సంవత్సరంలో కిష్టారం ప్రాంతంలో 9 మంది పోలీసులు, 2020 సంవత్సరంలో ఇర్పపల్లి అటవీ ప్రాంతంలో ముగ్గురు, చింతగుప్పా అటవీ ప్రాంతంలో 17మంది పోలీసులు, 2021లో టేకుల గుర్మా ఆటవీ ప్రాంతంలో 22 మంది పోలీసులపై కాల్పులు జరిపి హత్య చేసి చనిపోయిన పోలీసులకు చెందిన తుపాకులను ఎత్తుకెళ్ళి సంఘటల్లో దేవేందర్ రెడ్డి కీలకంగా నిలవడంతో పాటు ఛతీస్తగడ్ మరియు ఖమ్మం సరిహద్దు ప్రాంతాల్లో ఇన్ఫార్మర్ నేపంతో సాధారణ పౌరులను హత్య చేయడంతో పాటు, వివిధ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడంలో దేవేందర్ రెడ్డి నేరస్థుడు, దేవేందర్ రెడ్డిపై 20లక్షల రూపాయల రివార్డును వుంది.

సానుభూతిపరుడు తిరుపతి రెడ్డి ప్రస్థానం

పోలీసులు అరెస్టుచేసిన సానుభూతిపరుడు తిరుపతి రెడ్డి 1989లో ఉద్యోగరీత్యా దుబాయికి వెళ్ళి వచ్చి తన గ్రామంలో కెనాల్ కాంట్రాక్ట్ పనులు చేయించే తిరుపతిరెడ్డికి దడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్తో పరిచయం కావడంతో జనగాం ఏరియా పీపుల్స్వార్ దళాలకు నిత్యావసర వస్తువులను అందజేసేవాడు. ఇదే సమయంలో తిరుపతి రెడ్డికి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ తో పరిచయం అయింది. ఈ పరిచయం. తిరుపతి రెడ్డి మావోయిస్టు నాయకులకు కావల్సి వస్తువులను అందజేయడంతో పాటు, దళసభ్యులకు రహస్యంగా చికిత్స అందించేవాడు.

ఇదే రీతిలో కంటి చికిత్స కోసం దేవేందర్ రెడ్డి తిరుపతిని మావోయిస్టు పార్టీ నాయకులకు సూచించడంతో నిన్న సాయంత్రం తిరుపతి రెడ్డి, మావోయిస్టుతో దేవేందర్ రెడ్డికల్సి హైదరాబాద్కు వెళ్ళే క్రమంలో సుబేదారి పోలీసులకు చిక్కారు. ఈ మీడియా సమావేశంలో ఏ.వి.రంగనాథ్, హనుమకొండ ఏసీపీ కిరణ్ కుమార్, సుబేధారి ఇన్స్పెక్టర్ ఉషకూర్ పాల్గొన్నారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-గార్ల

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సిపిఐ ఎమ్ ఎల్ హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరాస్వామి, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రేఖం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 29న హైదరాబాద్‌లో లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమ గోడపత్రికను స్థానిక నెహ్రూ సెంటర్ లో శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు.హమాలీలకు కనీస వేతనం అమలు చేసి గుర్తింపు కార్డులు జారీ చేసి పి ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం,ఇన్సూరెన్స్, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తో సంబంధం ఉన్న మార్కెట్ యార్డ్ లలో పని చేస్తున్న హమాలీ లను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూం ఇండ్లుమంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 55 ఏళ్లు నిండిన హమాలీ కార్మికులకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ లతో జరుగుతున్న ఈ అందోళనలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు మల్లయ్య, సర్వర్, ఇస్తారి,బిక్షం,సర్వయ్యసాయి, కోటయ్య, శ్రీను, సురేష్ తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

ఎంజేపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర చారి



నవతెలంగాణ-వర్ధన్నపేట


చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలుకరమనిఎం జె పి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర చారిఅన్నారు. మండలం ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం కోసం చిరుధాన్యాలతో తయారుచేసిన రాగి ఇడ్లీని పిల్లలకు అందించడం జరిగింది . అనంతరం ప్రిన్సిపల్ రాజేంద్ర చారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు గత నెల మార్చి 18వ తేదీన అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సును నిర్వహించి చిరుధాన్యాలకు శ్రీ అన్న ఆహారము అని నామకరణం చేయడం జరిగిందని ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి కూడా చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందని ఈ చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడం కోసం ఈరోజు పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం ప్రత్యేక ఆహారంలో భాగంగా రాగి ఇడ్లీని అందించడం ,చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు ఎక్కువగా బేకిరి జంక్‌ఫుడ్‌ను ఇష్టపడి హానికరమైన ఆహార అలవాట్లతో అనారోగ్యం పాలవుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకతి పరమైనటువంటి ఆహారపు అలవాట్లను అవలంబించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అశోక్ డిప్యూటీ వార్డెన్ శ్వేత ఉపాధ్యాయులు రాజేందర్ శ్రీలత అభిలాష్ ప్రమోదు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ పెంపుపై ఛలో మహబూబాబాద్

నవతెలంగాణ-బయ్యారం

వికలాంగుల పెన్షన్ రూ. 6వేలకు పెంపుసాధనకై ఛలో మహబూబాబాద్ కు తరలిరావాలని మండల దివ్యాంగుల అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విహెచ్ పిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం ఈ నెల 26 న మహబూబాబాద్ లోని ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగనున్నదని తెలిపారు. వికలాంగుల, వద్దుల వితంతుల పెన్షన్ 3016 నుండి 6000 లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి వికలాంగులకు వారి అర్హత ఆధారంగా ప్రభుత్వం ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని, దళిత బంధు మాదిరిగా ప్రతి వికలాంగుడికి వికలాంగుల బంధు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, ప్రతి వికలాంగుడు వికలాంగురాలు సభ్యులుగా ఉన్న కుటుంబానికి 15 లక్షలు తగ్గకుండా స్వయం ఉపాధి కింద రుణం మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ప్రమోషన్‌లో వికలాంగులైన ఉద్యోగులకు నాలుగు శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, వికలాంగులు ఉన్న కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ బానోత్ నాగేష్, గౌరవ సలహాదారులు బానోత్ బావసింగ్, మూడు రాములు, కాశమల్ల, వీరస్వామి, గుండ్ల సత్యం, సోమవారపు రవి, ఎమ్మార్పీ పిఎస్ నాయకులు ఎర్రయ్య, రాంబాబు, శైలు, నాగమణి, స్వరూప, మాధవి తదితరులు పాల్గొన్నారు.



బీసీ జనగణన చేపట్టే వరకు ఉద్యమిస్తాం

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జనగణన జరిగే వరకు తెలంగాణబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ సంఘం రాష్ట్ర నాయకులు దేశగాని కృష్ణగౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం టీఆర్‌ఏ కార్యాలయంలోటి బి సి యస్ యస్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలోదేశ, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జనగణన జరిగే వరకు తెలంగాణ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ సంఘం రాష్ట్ర నాయకులు దేశగానికష్ణ స్పష్టం చేశారు. రాష్ట్రఅధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడు పులి శోభన్ గౌడ్‌కి నియామక పత్రంని అందజేశారు. ఈ సందర్భంగా శోభన్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులకు రాష్ట్ర నాయకులకు కతజ్ఞతలు తెలియజేశారు బీసీల సంక్షేమానికి వారి సమస్యలపై పోరాడుతానని వారన్నారు.

ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అనంత ప్రసాద్ చిన్నగూడూరు మండల ప్రెసిడెంట్ పసనాది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలి : అరూరి



నవతెలంగాణ-ఐనవోలు

మండలం లో ముస్లిం సోదరులకు క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐనవోలు మండల ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఇఫ్తార్ విందులు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీ రాములు,జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎల్లావుల లలితా యాదవ్,జడ్పీ కోఆప్షన్ సభ్యు లు ఉస్మాన్ అలీ, తహశీల్దార్ రాజేష్, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఐనవోలు దేవస్థానం చైర్మన్ మజ్జిగ జయపాల్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చంద్రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, మండల కో ఆప్షన్ గుంశావళి, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దపాక రవీందర్, మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సమ్మయ్య, ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, అనుబంధ అనుబంధ సంఘాల అధ్యక్షులు రాఘవులు, దుప్పెల్లి కొమురయ్య, సింగారపు విజయభాస్కర్, మరుపట్ల నరేష్, అబ్బాస్ అలీ, ప్రచార కార్యదర్శి తాండ్ర కోమలత, ఎంపీటీసీలు కొత్తూరు కల్పన మధుకర్, మెరుగు రాజేందర్ మాజీ ఎంపిటిసి స్వప్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లెపల్లి పరమేశ్వర్, కార్యకర్తలు, ముస్లిం సోదరులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రంజాన్ పండుగ పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన, నూతన దుస్తులను తాసిల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ముస్లిం సోదరులకు అందించారు. మండల మొత్తంగా సుమారు 250 మందికి రాష్ట్ర ప్రభుత్వం నూతన దుస్తులను పంపించిందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్ ఐ శ్రీధర్ వీఆర్ఏ గంజి నరసింహులు, బొంకూరి రవీందర్, ఎండి నసుర్, రైముద్దీన్, సుకుర్, తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేట : మనవత్వానికి ప్రతిగా రంజాన్ మాసం పండగని మండల మజీద్ మహమ్మదీయ కమిటీ అధ్యక్షుడు ఎండి అయ్యూం, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీలు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం నిరుపేద ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం అందించే బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ విశిష్టతను కులమతలకతీతంగా మానవత్వంతో మెలగడమే సాటి మానవుల పట్ల ఆలోచించి కష్టనష్టాలలో ఉన్నటువంటి ఏ కులం ఏ మతం వారైనా ఇబ్బందుల్లో ఉంటే వాళ్లను ఆదుకుంటూ వాళ్ళ కూడా రంజాన్ పండుగ ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని అల్లను ప్రార్థిస్తున్నామని పేదముస్లింలు పండుగను ఘనంగా జరుపుకోవాలననే ఉద్దేశంతో ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బాషు,జానీలు పాల్గొన్నారు.

నల్లబెల్లి : రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని 50 నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకి నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ సహదయాన్ని చాటుతూ ఈ సంవత్సరం కూడా ఆర్థిక సహాయం అందించిన కుటుంబానికి ముస్లిం కుటుంబాలు దీవెనలు అందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, ఇతర గ్రామాల సర్పంచులు అమరేందర్, మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాధనపల్లి ధర్మేందర్, ఉపసర్పంచ్ లతా నాగేశ్వరరావు, ముస్లిం కుల పెద్దలు షబ్బీర్, నన్నేసాహెబ్, సద్దాం, అహ్మద్ వార్డు సభ్యులు వేల్పుల రవి, పరికి నవీన్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.







దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల, బావోజీ తండాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు రావుల శ్రీనివాస్ రెడ్డి, బానోత్ జమున గోపాల్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో సేకరిస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రానికి వరిధాన్యం తెస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పీఏసీఎస్ సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివద్ధి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ సెంటర్లు 11, ఐకేపీ సెంటర్లు 7, మొత్తం 18 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. సకాలంలో రైతుల ఖాతాలో డబ్బు జమచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాకనాటి పద్మ ఉపేందర్ రెడ్డి, రాపోలు సుదర్శన్, ఆవుల సోమన్న, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, దేశెట్టి మహేష్, గజ్జి శివయ్య, కొండపల్లి విజయపాల్ రెడ్డి, సీఈఓ మురళి, ఆర్ఐ భూక్య లస్కర్, బీఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్, దాసరి శ్రీనివాస్, ఆవుల కిరణ్, ఎండీ అబ్దుల్ల, కొయ్యేడి రాజు, అనపురం యాకయ్య, ఆవుల లింగయ్య, దేశెట్టి నారాయణ, బావోజీ తండా ఉపసర్పంచ్ జాటోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పతనం తప్పదు : కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల

చాలి చాలని వేతనాలతో స్వయం సహాయక సంఘాల అభివద్ధికి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలను పరిష్కరించుకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్లో వివోఏలు చేపట్టిన నిరవాధిక దీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా చెవిలో పువ్వులతో వినూత్నంగా నిరసన చేపట్టారు.ఈ దీక్ష లో సంఘిబావంగా పాల్గొని ఆయన మాట్లాడుతూ వివోఏల కు నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించి,పని భారం తగ్గించి, అర్హులైన వారిని సిసిలుగా ప్రమోషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు.వివోఏల కు పది లక్షల భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని భావించిన కార్మికుల కు ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతుందని వివోఏల సమస్యలను పరిష్కరించకుంటే సియం కేసీఆర్ కు రాజకీయాలలో శాశ్వత విశ్రాంతి ఇవ్వడం తప్పదని హెచ్చరించారు. సంఘిబావం తెలిపిన వారిలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి మాజీ ఎ యం సి చైర్మన్ బి.నాగేశ్వరరావు, జిల్లా, నియోజకవర్గ నాయకులు జి.వెంకటరెడ్డి, బి.సురేష్, బి.రవి,బి.రాంసింగ్, పాషా,పఠాన్, నాగరాజు తదితరులు ఉన్నారు. దీక్ష లో పాల్గొన్న వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శోభ, నాయకులు బి.ఉమా,యం.వినోద,జ్యోతి,అనిత, లక్ష్మి,అరుణ, విజయ్ కుమార్, సైదులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




ఆనందింపు జనశక్తి

నవతెలంగాణ

జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శనివారం 22 ఏప్రిల్ 2023





మండుతున్న ఎండలు...

సంక్షిప్త వార్తలు............

పీఏసీఎస్ చైర్మన్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రం దుబ్బగుడెంకు చెందిన విరగంటి అనిత మరణించింది. శుక్రవారం దహన సంస్కారాల నిమిత్తం పీఏసీఎస్ చైర్మెన్ చల్లా తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం చేశారు. దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. అలాగే కుదురుపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో గాయపడిన బాధితురాలు గోగు లచ్చక్కను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు., అదే గ్రామంలో అనారోగ్యంతో సోగల మల్లయ్య భార్య మరణించగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది.

మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-గణపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ ఎస్ సతీష్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఎంపివో హరీష్ చంద్ర రెడ్డి, యూనియన్ బ్యాంకు మేనేజర్ క్రాంతి ఆద్వర్యంలో మైనారిటీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు యూనిట్లకు గాను 25మంది ఇంటర్వ్యూకు హాజరు అయినట్లు తెలిపారు. 103 మంది లబ్దిదారులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా అందులో 86 మంది కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. 25 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని, అర్హులకు తక్కువ వడ్డీపై రుణాలు ఇస్తునట్టు ఎంపీడీఓ తెలిపారు.

1 నుండి 3 వరకు బొడ్రాయి ప్రతిష్టాపన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో మే 1, 2, 3 తేదీల్లో బొడ్రాయి, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ దేవత, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా యాగ నిర్వహణ సమితి ప్రకటనలో తెలిపారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

హైద్రాబాద్ లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందుటకు జిల్లాలోని అనాధ, పాక్షిక అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంచార్జీ సంక్షేమాధికారి టి శైలజ శుక్రవారం తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ మే 9 అని, 2023-24 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి పూర్తి చేసి, తల్లితండ్రులను కోల్పోయిన బాలికలు, నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలను కల్పించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు జిల్లా కేంద్రంలోని బాల రక్షాభవన్, మంజూర్ నగర్ కార్యాలయంలో మే 9వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, వివరాలకు 9848416376, 7981803272 నంబర్లలో సంప్రదించాలని, పై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈనెల 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - ములుగు

ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు వారికి తగు న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయుటకు సిద్ధంగా ఉన్నవారు ఈనెల 29 సాయంత్రం 5.00 వరకు తమ సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివ జ్యోతి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి శుక్రవారం తెలిపారు. పారా లీగల్ వాలంటీర్ల కనీస విద్యార్హత ఎస్ఎస్సి అని, దరఖాస్తు చేసుకున్న వారి నుంచి శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం 50 మందిని నియమిస్తారని, ఎలాంటి జీతం, దినసరి వేతనం ఇవ్వబడదని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 16న అనుమానస్పదంగా మృతిచెందిన గ్రామపంచాయతీ కార్మికుడు షేక్ యాకుబ్ పాషా కుటుంబానికి శుక్రవారం కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, 2వేల500 నగదు అందజేశారు. మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, సయ్యద్ హుస్సేన్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా శ్యాంలాల్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నర్రా కిషోర్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి నర్సయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నేలపోగల గ్రామానికి చెందిన జనగాం చిన్న ఐలయ్య ఇటీవలే అనారోగ్యంతో మతి చెందాడు. బాధిత కుటుంబానికి నేలపోగుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరబుడ్డి ఆగా రెడ్డి ఐలయ్య 5000 రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం అందించడం జరిగింది. ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఐలయ్య జనగాం సోమయ్య యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆర్థికసాయం

నవతెలంగాణ-దెస్క్

మండలంలోని రామన్నగూడెం తండాకు చెందిన బాధావత్ చందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి కలిసి పరామర్శించి ఓదార్చారు. గ్రామ యువత చేపట్టిన విరాళాల సేకరణ మొత్తం 10,000 రూపాయలు అందజేశారు. సహాయం చేయడానికి ముందుకు వచ్చిన యువతను అభినందించారు. సర్పంచ్ బిఖ్య నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గండ్ర జ్యోతి పరమర్శ

నవతెలంగాణ-రేగొండ

నారాయణపురం గ్రామానికి చెందిన మోటం సాయిలు గణపాక ఎల్లమ్మ దమ్మన్నపేట గ్రామానికి చెందిన బొమ్మ రాజు, దురిశెట్టి రాజ నరసయ్య, నాగుర్లపల్లి గ్రామానికి చెందిన గంజి ధనుంజయ్, రేపాక గ్రామానికి చెందిన చేరాలు, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చిర్రా వెంకటయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబాలను శుక్రవారం వరంగల్ జెడ్పి చైర్పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించి ఓదార్చారు. ఎంపీపీ లక్ష్మీ రవి, జెడ్పిటిసి విజయముత్యం, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి సర్పంచులు శ్రీనివాసరావు, సంధ్య వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు శ్రీధర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈ నెల 23న టి ఎస్ డబ్ల్యూ అర్ ఈ ఐ సొసైటీ ఆధ్వర్యంలో 2023?24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష టి జి సెట్ కొరికిషాల మోడల్ స్కూల్ లో నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి తెలిపారు .పరీక్ష ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందని పరీక్షకు విద్యార్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని కోరారు. పరీక్ష కేంద్రానికి పరకాల నుండి ఉదయం 8:30,9:00 గంటలకు బస్ సౌకర్యం ఉందని తెలిపారు.

ఏటూర్ నాగారం బ్లాక్' కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా రేగ కళ్యాణి

నవతెలంగాణ- తాడ్వాయి

ఏటూర్ నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, తాడ్వాయి నాలుగు మండలాల ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామానికి చెందిన సర్పంచ్ రేగ కళ్యాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్‌గా గెలుపొందారు. ఉత్తమ సర్పంచ్‌గా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. దీన్ని గుర్తించి ఎమ్మెల్యే సీతక్క కళ్యాణిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని కళ్యాణి అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చేందుకే అధిక ధరను కేటాయిస్తూ



రైతులు అభివృద్ధి చెందాలన్నదే కేసీఆర్ ఉద్దేశం అన్నారు. ఎవరు కూడా దళారులకు ధాన్యాన్ని విక్రయించదని కోరారు. ఈ కార్యక్రమంలో రైసాస జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వైస్ ఎంపీపీ కల్లూరు అనిల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, నాయకులు రైతులు పాల్గొన్నారు.



బొడ్రాయి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామంలో బొడ్రాయి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు మల్లెల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొండూరి శ్రీదేవి నరేష్, సర్పంచ్ నాగేశ్వరరావు, బెల్లంకొండ రోశయ్య, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు, రాజ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గంగారం గ్రామ ప్రజలు భాగస్వాములై విజయవంతంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాస బస్వా రెడ్డి వడకపురం సారయ్య, బొనగాని శ్రీను, గడ్డం వెంకన్న, మాదాడి ప్రతాప్ రెడ్డి, సురభాక సమ్మయ్య, మల్లెల భాగ్యలక్ష్మి, యానాల లక్ష్మి, కొత్తపెల్లి లక్ష్మి, గడ్డం నాగలక్ష్మి, వడకపురం స్వరూప, ముద్దసాని భాగ్య, బొనగాని రామ, గౌరబోయిన సారక్క, ఇర్ప మోహన్రావు, ఇర్ప సమ్మక్క, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్న ఆడిట్ శాఖ డైరెక్టర్

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను శుక్రవారం ఆడిట్ శాఖ డైరెక్టర్ మార్తినేని వెంకటేశ్వర్ రావు, ఆడిట్ అధికారులతో కలిసి సందర్శించి, దర్శించుకున్నారు.వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే, సమర్పించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆడిట్ శాఖా డైరెక్టర్ మార్తినేని వెంకటేశ్వరరావు గారికి శాలువాలు కప్పి, వనదేవతల ప్రసాదం, వస్త్రాలు సమర్పించి సన్మానించారు. అయన వెంట అడిట్ శాఖ మల్టీ జోన్ 1 డిప్యూటీ డైరెక్టర్ పోరిక రాము, జిల్లా అడిట్ అధికారి దేవేందర్, సహాయ ఆడిట్ అధికారి నాగపూరి రమేష్, జవ్వాజీ సురేష్, పి. క్రిష్ణ మోహన్, బండి శ్రీనివాస్, కొత్తూరు ధీరజ్ రెడ్డి, సీపీఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ తదితరులు ఉన్నారు.



ప్రధానమంత్రి జీవనజ్యోతి వినియోగించుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజనను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బచ్చన్నపేట శాఖ మేనేజర్ శివశంకర్ కోరారు.శుక్రవారం మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. బీమాలో సంవత్సరానికి 436 రూపాయలు తమ బ్యాంకు ఖాతాల నుండి చెల్లించినట్లయితే రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుండ 50 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. చిన్నన రామ చర్ల బ్యాంకు మిత్ర సభ్యురాలు సందెల కవిత, వివోఏ అంబికా, వల్లాల శ్రీను మంగళపల్లి కృష్ణమూర్తి, బ్యాంకు సిబ్బంది ఇమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంకు ఆదర్శ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ గురుకులంకు మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపికక అయినట్లు ప్రిన్సిపల్ కష్ణవేణి శుక్రవారం తెలిపారు. పాఠశాలలో విద్యనభ్యస్తున్న అండర్ గ్రాడ్యుయేట్స్ కామన్ ఎగ్జామ్ లో పాఠశాలకు చెందిన బావండ్లపల్లి సానియా 32వ ర్యాంకుతో తెలంగాణ గురుకులంలో స్థానం లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్

నవతెలంగాణ-చిట్యాల



కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఏలేటి సరోజనా లింగ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని ఏలేటి రామయ్య పల్లె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నర్సులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సోదరభావనకు ప్రతీక రంజాన్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

సోదర భావనకు ప్రతీక రంజాన్ పండుగ అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం ఆపార్టీ నియోజక వర్గ అధ్యక్షులు మోకిన పల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ము స్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి జీడి యాకోబు, నీరటి దీపక్, వంగాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా వ్యవసాయ శాఖపై ఆ శాఖ వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి పలు అంశాలపై వివరించారు. విద్యాశాఖ చర్చల్లో మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ.. మన ఊరు మనబడి వచ్చే విద్యా సంవత్సరానికి యూనిఫార్మ్ డిజిటల్ తరగతులు, గ్రంథాలయ పుస్తకాల ఆవిష్కరణ పరీక్షల నిర్వహణ తీరు తదితర అంశాలపై చర్చించారు. గోవిందరావుపేట, పస్రా పీహెచ్‌సీ వైద్యాధికారులు సుకుమార్, మధు మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ చేయాలని ఏకగ్రీవ తీర్మానాన్ని రాం నగర్ సర్పంచ్ భూక్య మోహన్ రాథోడ్ ప్రతిపాదించారు. సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం పశు వైద్య అధికారి రాజశేఖర్ పశువులకు చికిత్సలు, రెండవ విడత గొర్రెల పంపిణీ మినీ డైరీల పంపిణీ గురించి వివరించారు. ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మినీ డైరీ విషయంలో రెండు బర్లకు బదులుగా ఒక బర్రెను మాత్రమే ఇచ్చి మరో బర్రెను కమిషన్ల కింద అధికారులు చూసుకున్నట్లుగా తమ దష్టికి వచ్చిందని విచారణ జరపాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ఏఈ తారాచంద్ వివరిస్తుండగా ఎంపిటిసి ఏడుకొండలు మరికొందరు సర్పంచులు దెబ్బతిన్న విద్యుత్ లైన్ ల వివరాలను అందించి పునరుద్ధరించాలని కోరారు. పంచాయతీరాజ్ ఏఈ అజిత్ సిసి రోడ్లు ఇతర పంచాయతీ రోడ్ల మరమ్మత్తుల గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం నుండి ఏపీఓ ప్రసూన పనుల నిర్వహణ తీరును సభలో ప్రస్తావించారు. ఈ దశలో పాపయ్యపల్లి సర్పంచ్ రాజేష్ రెండు సంవత్సరాల క్రితం గ్రామంలో పలువురు ఉపాధి కూలీలు నిర్మించుకున్న సోప్ పీట్ లకు ఇంతవరకు బిల్లులు రాలేదని రాంనగర్ సర్పంచ్ మోహన్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ఏపీఎం నాగేశ్వరరావు మహిళా సంఘాలు రుణాలు పావలా వడ్డీలు ప్రస్తావించారు. ఎంపీటీసీ చాపల ఉమాదేవి మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఖాతాలు జమకాకుండానే మంత్రి సత్యవతి రాథోడ్ రాక సందర్భంగా వేదికపై చెక్కులు పంపిణీ చేసి హంగామా చేశారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎంపీఓ సాజిదా బేగం మాట్లాడుతూ గ్రామపంచాయతీలు పన్నుల వసూలు తదితర అంశాలపై సంపూర్ణంగా పంచాయతీ వ్యవస్థ ను విశ్లేషించారు. ఎస్సీ కార్పొరేషన్ నుండి అధికారులు హాజరు కాకపోగా తరువాత గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ నుండి ఎటి డబ్ల్యూఓ. దేశిరామ్‌నాయక్ బిసి సంక్షేమ శాఖ నుండి సరిత ఐటిడిఏ పనుల నుండి ఏఈ జ్యోతి ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఏఈ ప్రమోద్ నీటిపారుదల శాఖ నుండి ఏఈ ఉపేందర్ రెడ్డి, మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి సిడిపిఓ మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి మాట్లాడారు. ఈ తరుణంలో అద్దె భవనాల్లో అంగన్వాడీ నిర్వహణపై పలువురు ఎంపిటిసిలు ఉమాదేవి ఏడుకొండలు నాగలక్ష్మి ధరావత్ పూర్ణ పక్కాభవనాలు నిర్మించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ముగింపు సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అత్యవసర సేవలను వినియోగిం చుకుంటూ తాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.



ఒక సీసీ కెమెరా వెయ్యి మందితో సమానం

నవతెలంగాణ-మహాముత్తారం

ఒక సీసీ కెమెరా వెయ్యి మందితో సమానమని ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొనంపేట గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాలు నేరస్తులను పట్టుకోవడంలో ఉపయోగపడతాయన్నారు. అందరూ సిసి కెమెరాల ఏర్పాటుకు తోడ్పడాలని అన్నారు. సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మండల అధ్యక్షులు జిట్టబోయున సాంబయ్య . ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 121 బూత్ అధ్యక్షులు శ్రావణ్ . జెట్టి శివకూమర్. ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆకర్షితులై పలువురు బిజెపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర దళిత మోర్చా నాయకులు దుప్పటి భద్రయ్య. తదితరులు పాల్గొన్నారు

బదిలీలు చేపట్టటడం సరికాదు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం పిఓ టిఎస్అఎండిసి అధికారులను, ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే బదిలీలు చేపట్టటడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతక రాజబాబు ప్రకటనలో పేర్కొన్నారు. మన సంపద పక్క జిల్లాకి తరలిపోతుంటే మండల మేజిస్ట్రేట్ ఎంక్వరీ పోవడం తప్పు చేసిందేమీ లేదన్నారు. అక్రమంగా ఇసుక రవాణాపై మండల మేజిస్ట్రేట్ ఫీల్డ్ కు వెళ్తే తహసీల్దార్ బెదిరించి బదిలీ చేశారన్నారు. ఇదంతా పీఓ కనుసన్నల్లోనే జరి గిందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కమిటీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పి ఓను వెంటనే బదిలీ చేయాలన్నారు.

ఎండుతున్న పొలాలు..

ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రోజురోజుకు మండుతున్న ఎండలతో మండలంలో తాడిచెర్ల, ఎడ్లపల్లి, రుద్రారం,నాచారం,కొండంపేట,రుద్రారం,మల్లారం,పెద్దతూ%శీ%ఢ గ్రామాల్లో బోర్ బావులు, చెరువులు, వాగుల తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వరి పంటలు చివరికి కోత దశలో ఎండుతున్నాయి. బాధిత రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎడ్లపల్లి అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా బొగ్గుల వాగు ప్రాజెక్టు ఆయకట్టు సుమారుగా 6 వేల ఎకరాలు ఉంటుంది.ఈ యసంగిలో 5వేల ఎకరాల్లో సాగు చేశారు. పొలాలకు నీరు ప్రవహించే కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో నీరు కాల్వలపై నుంచి వధాగా పోతుందని రైతులు వాపోతున్నారు. నీరు వధాగా పోవడంతో పొలాలకు నీరు అందక నోట్లో కొచ్చే చివరి దశలో ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆరుగాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి నోట్లో కొచ్చే సమయంలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గులవాగు ప్రాజెక్టు కాల్వలు చెత్తా, చెదారం నిండిపోవడంతో నీరు చివరి తడి కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పట్టించుకొని కాల్వలు శుభ్రం చేసి పొలాలకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీల గైర్హాజరుపై సర్వత్ర చర్చ

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి మండల సర్వసభ్య సమావేశానికి బిఆర్ఎస్ ఎంపీటీసీలు గైర్హాజరు కావడంపై మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపిటిసిలు హాజరు కాకపోవడంపై కారణం ఏంటని రాజకీయ నాయకులు సందేహం వెలిబుచ్చుతున్నారు. గతంలో కూడా ఎంపీటీసీలు ఒకసారి మూకుమ్మడిగా మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించడం జరిగింది. ఈసారి అధికార పక్షం ఎంపీటీసీలు హాజరు కాకపోవడం చర్చకు దారితీస్తోంది. మండలంలో మళ్లీ గతంలో మాదిరిగానే ఏమైనా అసంతృప్తి ఉందా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీలో లుకలుకలు బయటపడితే అది ఎక్కడికి దారితీస్తుందో అన్న అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కొందరు ఎంపీటీసీలను సంప్రదించగా ఆరోగ్య కారణాల వల్ల రాలేదని చెప్పినప్పటికీ చర్చ కొనసాగుతుంది.

అటవీశాఖ అధికారులను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్యరాజు 15 రోజుల క్రితం అటవీ శాఖ వేధింపుల వల్ల మృతిచెందాడు. ఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా ఇప్పటివరకు అటవి శాఖ అధికారులను అరెస్టు చేయకపోవడం శోచనీయమని, వారిని అరెస్ట్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య నాయక్ ప్రకటనలో అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులను పక్కదారి పట్టించడం సరికాదని అన్నారు. గతంలో మహాముత్తారం మండలంలో జరిగిన రెండు ఎస్సీ ఎస్టీ కేసులను పక్కదారి పట్టించిన చరిత్ర డీఎస్పీకి ఉందని వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం కోసం రేపు ఆదివారం కాటారం డిఎస్పి కార్యాలయం ముందు శాంతియుత మహా ధర్నా ఉందని, విజయవంతం చేయాలన్నారు. లంబడి హక్కుల పోరాట సమితి జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్ ,జాతీయ ఉపాధ్యక్షులు బానోత్ వసంత్ నాయక్ ,రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్, రాష్ట్రం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ సురేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ నాయక్. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, హాజరవుతున్నారని తెలిపారు.

'దుండగులపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ బస్వాపూర్ శివారులో సర్వేనెంబర్ 6 లో గల పంట పొలం వద్ద ఉన్న కరెంటు స్టార్టర్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 12వ తేదీన ధ్వంసం చేశారని, దుండగులపై చర్యలు తీసుకోవాలని భూమి యజమానురాలైన వెన్నపురెడ్డి మల్లక్క ప్రకటనలో కోరారు. రెండు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు కరెంటు తీగలు అమర్చి నా భర్తను హత్య చేశారని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు తిరగకముందే నన్ను చంపాలని ప్రయత్నం చేస్తున్నట్లు అనుమానంగా ఉన్నదని నా భర్త చనిపోవడం వల్ల నేను ఒంటరిగా మహిళగా జీవన సాగిస్తున్నట్టు తెలిపారు. ఈక్రమంలో కరెంటు స్టార్ట్ ధ్వంసం చేయడం తనకు ప్రాణభయంగా ఉంది అని తెలిపారు. పోలీసులు వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎండలతో జాగ్రత్త..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని ఏజెన్సీలో రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కనీస జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆడెపు చిరంజీవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ లోనే ఎండలు మండిపోతున్నాయి. మే నెలలో ఎంత తీవ్రంగా ఉంటాయో అంచనా వేయవచ్చని అన్నారు. ఎండలో తిరిగేవారు వడ దెబ్బ బారిని పడి ఆకలిని కోల్పోయి, శక్తిని కోల్పోయి బలహీనంగా మారడం వంటివి జరుగుతుంటాయన్నారు. వేడి గాలులు వీచిన సమయంలో డిహైడ్రేషన్‌తో పాటు, వడదెబ్బ గురి అయ్యే అవకాశాలుంటాయని అన్నారు. శరీర ఉష్ణోగ్రతలు పెరగడం తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, శరీరంలోని నీటి శాతం కోల్పోవడం, నాలుక ఎండిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే ఎండ దెబ్బ తాకినట్లుగా గుర్తించి వెంటనే నీడపట్టుకు తీసుకువెళ్లి నీరు తాగించాలన్నారు. చల్లని నీటితో ముంచిన గుడ్డతో శరీరమంతా తుడువాలని మెడ, చాతి పై ఐస్ ప్యాక్స్ ఉంచి, ఫ్యాన్ గాలి తగిలేలా చూడాలన్నారు. ఎండలో తిరగాల్సి వస్తే.. సరిపడా తాగునీటిని తరచూ తీసుకోవాలని సూచించారు. పిల్లలకు, వృద్ధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంతవరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడమే మంచిదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



ముస్లింలకు సేమ్యా ప్యాకెట్లు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు బచ్చన్నపేట మసీదులో ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్ తన వంతు సాయంగా శుక్రవారం ప్రతి ఒక్క ముస్లిం సోదరునికి కిలో చక్కర, కిలో సేమియా ప్యాకెట్లను అందించారు. అనంతరం ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌస్, దస్తగిరి, ఈ సుబ్,షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

సొమ్మొకరిది......సోకొకరిది

సింగరేణి క్వార్టర్లు.... ప్రభుత్వ ఉద్యోగులకా

ప్రభుత్వ క్వార్టర్లు... సింగరేణికి ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పెరిగిపోతున్న రాజకీయ జోక్యం

ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సౌకర్యార్థం నిర్మించిన భూపాలపల్లి రామప్ప కాలనీ క్వార్టర్ల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యవహార శైలి సొమ్మొకరిది...సోకొకరిది చందంగా వ్యవహరిస్తున్నదని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆరోపించారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్మించిన క్వార్టర్లు సింగరేణి ఉద్యోగులుగా లేక ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ప్రజా ప్రతినిధులకా ...., ఏనాడైనా ఎక్కడైనా ప్రభుత్వం నిర్మించిన క్వార్టర్లు సింగరేణికి ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని నిలదీశారు. సింగరేణి కార్మికులు ఎంతో కష్టపడి సంస్థకు లాభాలు చేకూర్చి తద్వారా సంస్థ నిర్మించిన క్వార్టర్లను ఇతరులకు కట్టబెడుతుంటే గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్, ప్రాతినిధ్య సంఘమైన ఏఐటీయూసీ లు ఈ అక్రమాన్ని ఎదిరించడంలో విఫలమై కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయని మండిపడ్డారు. 120 సంవత్సరాల చరిత్రలో ఏ ప్రభుత్వము కూడా సింగరేణిలో వేలు పెట్టింది లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం క్వార్టర్ల విషయంలోనే కాక సంస్థకు సంబంధించిన ప్రతి విషయంలో నిర్ణయం తీసుకోవడం కార్మిక ద్రోహమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు సొంత ఇంటి నిర్మాణం కోసం 200 గజాల భూమి ఇస్తామని, ఇల్లు నిర్మించుకున్న కార్మికులకు 10 లక్షల రూపాయల లోను ఇస్తామని నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేసింది లేదని దుయ్యబట్టారు. డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లను సీనియార్టీ ప్రతిపాదికన కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గెలిచిన సంఘాలు కూటమిగా కలిసి కౌన్సిలింగ్ పేరిట



కరెన్సీ దోపిడీ చేస్తున్నారని, కార్మికులకు పై క్వార్టర్ వచ్చిన వారికి కింద ఇస్తామని, క్వార్టర్ రాని వారికి క్వార్టర్ ఇప్పిస్తామని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. యాజమాన్యం సీనియార్టీ ప్రతిపాదికన మైన్స్ మీద నోటీసు బోర్డు ద్వారా కార్మికులకు క్వార్టర్లు అలాట్మెంట్ చేయాలని, కౌన్సిలింగ్ ని రద్దు చేయాలన్నారు. కౌన్సెలింగ్ పెట్టినంత మాత్రాన కార్మికులకు న్యాయం జరగడం లేదని కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. సింగరేణి క్వార్టర్ లో ఉంటున్నటువంటి ప్రభుత్వ ఆఫీసర్లు , ప్రజా ప్రతినిధులను వెంటనే ఖాళీ చేయించి కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు కె. వేణుగోపాల్ యాదవ్ , సిరంగి రాజయ్య, పిట్ సెక్రటరీలు బండి శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, సిహెచ్ . లక్ష్మీనారాయణ, కూకట్ల రాజయ్య పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ బిఎంఎస్ పోరాటానికి సంపూర్ణ మద్దతు

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డిఓ

నవతెలంగాణ- కోల్ బెల్ట్



సింగరేణి పరిరక్షణకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) పోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కేటీకే- 6వ గనిలో బిఎంఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ద్వార సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ సింగరేణి యాజమాన్య నిర్లక్షం వల్ల, కేసీఆర్ ప్రభుత్వం తీరుతో సింగరేణి మను గడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని , రాష్ట్ర పవర్ యుటిలిటీస్ నుండి సింగరేణి బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారుగా రూ.25,000 వేల కోట్ల రూపా యల బకాయిలుగా చేరుకున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ 10,000 వేల కోట్లు బ్యాంకుల్లో అప్పుతీసుకొని వడ్డీకడుతున్న పాపం ఎవరిదని, ప్రభుత్వం సింగ రేణి సంస్థకి 15,000 వేల కోట్లు విద్యుత్ బకాయిలు చెల్లించాల్సింది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే సింగరేణి లో 45 నూతన బొగ్గు గనులు వస్తాయన్న కేసీఆర్ నేడు తెలంగాణను బొందల గడ్డ గా మార్చడమే కాక, బొగ్గు గనుల్లో ప్రవేటు వ్యక్తులకు బొగ్గు ఉత్పత్తికి అ న ు వ ు తి చ్చి కార్మికుల పిల్లకు, న ూ త ్ న ఉద్యోగాలకు గండి కొడుతున్నారన్నారు. బొగ్గు బ్లాకులను వేలం ద్వారా పొంద కుండా అడ్డుపడుతున్నది ఎవ్వరో జవాబు చెప్పాలని నిలదీశారు. తెలంగాణా ప్రభుత్వం మెడికల్ బోర్డు అవినీతితో పాటు సింగరేణి కుంభకోణాలపై టీబీజీకే ఎస్ కార్మిక సంఘం మొద్దు నిద్రపోతుందని చురకలంటిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి వస్తే ఎవరి బినామీగా మారింది, కోయగూడెం లో వేసిన టెండర్ లిక్కర్ స్కామ్ అరబిందో శరత్ చంద్ర ఎవరి బినామీనో వారికి కోయగూడెం బొగ్గు బ్లాక్ ఎలావచ్చిందో తెలవదా అని మండి పడ్డారు. కోల్ ఇండియాలో కార్మికులకు అలవె న్స్ లపై ఐటీ మాఫీ చేస్తుంటే, కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు చేయదో చెప్పాలన్నారు. కోల్ ఇండియా లో కాంట్రాక్టు కార్మికులకు రోజుకు 935 రూ.జీతం చెల్లిస్తుంటే తెలంగాణ సింగరేణిలో మాత్రం 435 రూ.చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోసుకుంటున్నారన్నారు. అనంతరం అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్‌లను కేవలం సింగరేణి కార్మికులకే సీనియార్టీ ప్రాతిపదికన కేటాయించాలని, ఇతరులకు ఎట్టి పరిస్థితులను ఇచ్చేది లేదని, ఇప్పటికే ఇతరులకు ఎవరికైనా ఇచ్చి ఉన్న క్వార్టర్లను ఖాళీ చేయించి కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కీర్తి రెడ్డి టీబీజీకేఎస్ బ్రాంచి కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు రాసకట్ల నర్సింగారావు తన అనుచరగణంతో బిఎంఎస్‌లో చేరగా వారికి బిఎంఎస్ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. రాసకట్ల నరసింగరావు తో పాటు రాజశేఖర్ , భీమయ్య , తాళ్లపల్లి గణేష్ , సిహెచ్ ప్రవీణ్ పునీత్, రమణారెడ్డి, టీ. గణేష్ ,జె.నరేష్ లు చేరగా, బ్రాంచ్ నాయకులు వి. సురేందర్, రేణికుంట్ల మల్లేష్ , పాండ్రాల మల్లేష్, సాంబయ్య, బత్తుల స్వామి, శంకర్, నారాయణ, పిట్ సెక్రెటరీలు రంగనాయకుల జనార్దన్ , ఎండి యూసుఫ్, ఓరం లక్ష్మణ్, నాయకులు రఘుపతి రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజు, సాగర్ , బుచ్చయ్య , తదితరులు పాల్గొన్నారు.